



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 132 | ది. 26-8-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 132 | Date : 26-8-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |


## రైతు సంక్షేమమే దేశ సౌభాగ్యానికి పునాది

- పసుపు విలువ ఆధారిత ఉత్పత్తులతో రైతుల ఆదాయం పెంచాలి
- పసుపు రైతులతో నిర్వహించిన ముఖాముఖిలో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా
- 'సునహరి మిట్టి అభియాన్', మార్కెట్ అనుసంధాన కార్యక్రమాలను ప్రారంభించిన గవర్నర్



**నిజామాబాద్,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** రైతుల సంక్షేమమే రాష్ట్ర, దేశ సంక్షేమమని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. పసుపు సాగులో ఆధునిక సాంకేతికత, సహజ వ్యవసాయ పద్ధతులు, ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తులు, బలమైన మార్కెట్ అను-సంధానంతో రైతుల ఆదాయాన్ని పెంచాలని గవర్నర్ పిలుపునిచ్చారు. నిజామాబాద్‌లోని జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయంలో మంగళవారం పసుపు రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతుల సమక్షంలో "సునహరి మిట్టి అభియాన్', మార్కెట్ అనుసంధాన కార్యక్రమాలను గవర్నర్ ప్రారంభించారు. ఉత్తమ రైతు సంఘాలకు గవర్నర్ మెమంటో లు అందించి అభినందించారు. అనంతరం గవర్నర్ పసుపు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. నిజామాబాద్‌కు పసుపు సాగులో ప్రత్యేక గుర్తింపు ఉందని గవర్నర్ అన్నారు. సారవంతమైన నేలలు, రైతుల కష్టంతో ఈ ప్రాంతం దేశంలోని ప్రముఖ పసుపు ఉత్పత్తి కేంద్రంగా ఎదిగిందన్నారు. ఇక్కడ జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ఏర్పాటు కావడం ఈ ప్రాంత రైతుల చిరకాల ఆకాంక్షకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక చొరవ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆశీస్సులతో ఇది సాకారం అయ్యిందన్నారు. సాగును లాభదాయకంగా మార్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. పసుపు కేవలం వ్యవసాయ ఉత్పత్తి మాత్రమే కాదని, భారతీ-య సంస్కృతి, సంప్రదాయం, ఆయుర్వేదం, ఆధ్యాత్మికత, నిత్య జీవితంతో ముడిపడిన విలువైన సంపద అని గవర్నర్ పేర్కొన్నారు. భారతదేశ వ్యవసాయ వారసత్వానికి పసుపు ప్రతీకగా నిలుస్తోందన్నారు. భారత్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారుగా కొనసాగించడంతో పాటు పసుపు ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి ప్రపంచ కేంద్రంగా అభివృద్ధి చేయడమే జాతీయ పసుపు బోర్డు లక్ష్యమని గవర్నర్ అన్నారు. పసుపు పండించే రైతుకు కష్టానికి తగిన గిట్టుబాటు ధర లభించడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో భారత పసుపుకు ప్రత్యేక గుర్తింపు లభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు నాణ్యత పెంపు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటకోత అనంతర నిర్వహణపై శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. బాయిలర్లు, పాలిషర్లు, చిన్నతరహా ప్రాసెసింగ్ యూనిట్లు రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు విలువ ఆధారిత ఉత్పత్తుల దిశగా దోహదపడతాయని తెలిపారు. సహజ వ్యవసాయం, ఎగుమతుల ప్రోత్సాహానికి దోహదపడే దూరదృష్టితో 'సునహరి మిట్టీ అభియాన్' కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రసాయన ఎరువులు, ఇతర ఇన్‌పుట్లపై ఆధారపడటాన్ని తగ్గించడం ద్వారా నేల సారాన్ని కాపాడటంతో పాటు.. పర్యావరణ పరిరక్షణ, సాగు వ్యయాన్ని తగ్గించేందుకు సహజ వ్యవసాయం తోడ్పడుతుందని అన్నారు. అవశేష రహిత, నాణ్యమైన పసుపుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, నాణ్యతకు ప్రాధాన్యమిస్తే రైతులకు మెరుగైన ధరలు లభించడంతో పాటు విదేశీ మార్కెట్లకు చేరుకునే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. మార్కెట్ అనుసంధాన కార్యక్రమాలు రైతులను నేరుగా దేశంలోని ప్రముఖ ఎగుమతిదారులతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తాయని గవర్నర్ అన్నారు. మార్కెట్ అవసరాలు, నాణ్యతా ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు.. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. రైతులు, శాస్త్రవేత్తలు, ఎగుమతిదారులు, పరిశ్రమలు, ప్రభుత్వాలు సమష్టిగా పనిచేస్తే భారత పసుపును ఆసియా, యూరప్, అమెరికా మార్కెట్లలో మరింత బలోపేతం చేయవచ్చని గవర్నర్ అన్నారు. రైతులు కేవలం పంట ఉత్పత్తి దారులు మాత్రమే కాదని.. దేశ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని గవర్నర్ పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే దేశ సౌభాగ్యానికి పునాది అన్నారు.

## అఖండ గోదారిని ఆరాధించేలా పుష్కరాలు

### గోదావరి పుష్కరాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

- భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు, పవిత్రతకు పెద్దపీట
- 10 కోట్ల మంది పుణ్య స్నానాలు చేస్తారని అంచనా
- 181 కొత్త ఘాట్ల నిర్మాణంతో సహా 440 ఘాట్ల అభివృద్ధి
- మొత్తం రూ.4,026 కోట్ల వ్యయంతో 4,932 పనులు



**అమరావతి, ఆగష్టు 25 (వార్తాప్రభ) :** ప్రకృతి ఆరాధన-ఆధ్యాత్మిక చింతన మమేకం చేస్తూ గోదావరి పుష్కరాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఎక్కడా పవిత్రత దెబ్బతినకుండా, భక్తులకు సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు పుష్కరాలు అత్యంత వైభవంగా జరపాలని చెప్పారు. పుష్కరాలు కేవలం ప్రభుత్వం నిర్వహించడమే కాదని, స్థానిక ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. పుష్కరాల్లో భాగంగా రూ.4,026 కోట్లతో చేపట్టిన 4,932 పనులకు సంబంధించి పురోగతిపై సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సమీక్షించారు. పుష్కరాలకు ఇంకా 10 నెలల సమయమే ఉన్నందున త్వరితగతిన అన్ని పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అయితే ఈ పనులకు సంబంధించి ఇప్పటికే రూ.899 కోట్లు ఆర్థిక శాఖ కేటాయింపులు జరిగాయని అధి కారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలిపారు. వీటిలో పట్టణా భివృద్ధి, ఆర్ అండ్ బీ, జల వనరులు, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి అత్యధిక పనులు ఉన్నాయి. ఇందులో తూర్పు గోదావరి జిల్లాలో 1,869, పశ్చిమ గోదావరి జిల్లాలో 625, కోనసీమ జిల్లాలో 1,501, ఏలూరు జిల్లాలో 426, కాకినాడ జిల్లాలో 321, పోలవరం జిల్లాలో 190 పనులు చేపడుతున్నారు. అయితే ఈ పనుల పూర్తికి అవసరమైన నిధుల సమీకరణపై అధికారులు దృష్టి పెట్టాలని, కేంద్ర సాయం కూడా తీసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు.

**2027 పుష్కరాలకు భారీగా భక్తులు..** 2015 మహా పుష్కరాల్లో ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 4.86 కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు చేయగా. 2027లో 8 నుంచి 10 కోట్ల మంది గోదావరి పుష్కరాలకు తరలి వస్తారని అంచనా వేస్తున్నట్టు అధికారులు వివరించారు. రోజుకు సుమారు కోటి మంది పుణ్య స్నానాలు చేసే అవకాశం ఉందన్నారు. రద్దీని తట్టుకునేలా మొత్తం 440 ఘాట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. వీటిలో ప్రస్తుతం ఉన్న 259 ఘాట్లను అభివృద్ధి చేయడంతో పాటు అదనంగా 181 కొత్త ఘాట్లను నిర్మిస్తున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 82 ఘాట్లు, పశ్చిమగోదావరి జిల్లాలో 40 ఘాట్లు, కోనసీమ జిల్లాలో 175 ఘాట్లు, ఏలూరు జిల్లాలో 44 ఘాట్లు, కాకినాడ జిల్లాలో 88 ఘాట్లు, పోలవరం జిల్లాలో 11 ఘాట్లు అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు.

**టెంపుల్ టూరిజంపై ప్రత్యేక దృష్టి..** గోదావరి పరివాహక ప్రాంతంలో ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నాయని... పిఠాపురంలో శక్తి పీఠం సహా పంచారామాల్లో 4 క్షేత్రాలు, ఇంకా ద్వారకా తిరుమల, అన్నవరం, వాడపల్లి, అంతర్వేది వంటి ప్రధాన ఆలయాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులు పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించేందుకు వీలుగా హోం స్టేలను ప్రోత్సహించాలని సూచించారు. కొత్తగా హోటళ్ల నిర్మాణం చేపట్టేవారికి త్వరితగతిన అనుమతులు ఇవ్వాలన్నారు. సమీక్షలో ఇంకా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'రాజమహేంద్రవరంలో వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం కన్వెన్షన్ సెంటర్ నిర్మించాలి. దేశ విదేశాల్లో ప్రముఖులు అందరికీ గోదావరి పుష్కరాలకు ఆహ్వానం అందించాలి. రాష్ట్ర విశిష్టత తెలిసేలా, ప్రతిష్ట పెరిగేలా చేసేందుకు ఇదొక అవకాశంగా భావించాలి. కూచిపూడి ఈవెంట్ వంటివి భారీ తరహాలో నిర్వహించేలా దేవాదాయ-పర్యాటక శాఖలు ప్రణాళికలు రూపొందించాలి. పుష్కర ఘాట్లను కలిపే రహదారుల నిర్మాణం సహా, పుష్కరాలు జరిగే 6 జిల్లాలో ఏ రోడ్లపైనా గుంతలు కనిపించకూడదు. పోలవరం ప్రాజెక్టును సందర్శించేలా రహదారుల నిర్మాణం జరగాల్సి ఉంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే మన లక్ష్యం

- కూటమి ఐక్యతను కాపాడండి..
- అనంతపురం అభివృద్ధి నా బాధ్యత..
- కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు, గౌరవం
- మై టీడీపీ యాప్‌లో కార్యకర్తల ఫీడ్‌బ్యాక్‌కు ప్రాధాన్యత..
- రాయదుర్గం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్



**రాయదుర్గం,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలమని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు, గౌరవం కల్పించడమే తమ లక్ష్యమని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ పిలుపునిచ్చారు. రాయదుర్గం నియోజకవర్గంలోని కణేకల్ మండలం నల్లంపల్లి వద్ద నిర్వహించిన నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**రాయదుర్గం ప్రజలకు ప్రేమ, పౌరుషం, అభిమానం ఎక్కువే..** "విజయనగరం రాజుల మూడో రాజధాని రాయదుర్గం. రాయదుర్గం కోటలో ఎంత పౌరుషం ఉందో.. ఇక్కడి ప్రజల్లోనూ అంతే పౌరుషం ఉంది. ఇక్కడ పట్టు చీరలు, జీన్స్ ఎంత ఫేమసో.. మీ ప్రేమ, అభిమానం, స్టైల్ కూడా అంతే ఫేమస్. అవన్నీ ఈరోజు ప్రత్యక్షంగా చూశాను. గత 11 ఎన్నికల్లో టీడీపీ కేవలం 4 సార్లు మాత్రమే గెలిచినా.. గెలిచినా, ఓడినా రాయదుర్గం నియోజకవర్గాన్ని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు. ఓబుళాపురం గనుల పేరుతో అడ్డగోలుగా అక్రమ మైనింగ్ జరుగుతున్నప్పుడు కమిటీ వేసి ప్రజల తరఫున పోరాడింది టీడీపీ. నాడు మనం చేసిన పోరాటానికి ఫలితంగా తాజాగా తీర్పు వచ్చింది. ప్రజల కోసం పోరాడింది.. ప్రజల తరఫున నిలబడింది తెలుగుదేశం పార్టీనే. మీ అందరి కష్టం, శ్రమతో 2024లో కాలవ శ్రీనివాసులు గారిని 43 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించుకున్నాం.

## ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తగా జస్టిస్ మల్లిఖార్జున రావు ప్రమాణ స్వీకారం





**విజయవాడ,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తగా నియమితులైన హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావుతో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో లోక్ భవన్ దర్బార్ హాల్ లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేయించారు. జిఏడి ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత లోకాయుక్త రిజిస్ట్రార్ ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తగా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావును నియమిస్తూ గవర్నర్ జారీ చేసిన అపాయింట్‌మెంట్ వారెం ట్‌ను చదివి వినిపించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జస్టిస్ (రిటైర్డ్) తల్లాప్రగడ మల్లిఖార్జునరావును గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించి పుష్పగుచ్ఛాలు అందించారు. కార్యక్రమంలో కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు & బీమా వైద్య సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, హైకోర్ట్ న్యాయమూర్తులు, డిజిపి హరీష్ కుమార్ గుప్తా, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంతరాము, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ శాసనసభ సెక్రటేరియట్ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, న్యాయశాఖ అధికారులు, ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


**IN THE COURT OF II ADDL JUNIOR CIVIL JUDGE : VIJAYAWADA**

O.S No.204 OF 2026

Between:
Canara Bank,
Kanuru Branch, Vijayawada,
Andhra Pradesh
Rep. by its Chief Manager
--------Plaintiff
AND
Sandu Naveena
--------Defendant

To:
Defendant
Sandu Naveena
W/o Suresh aged 33 years,
R/o 5-44, Donka Road,
Near Ranga Bomma Center,
Vijayawada – 520007

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై దావా నెంబర్.204/2026 నోటీసులు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా పై దావా సంగతులు తెలియ చేయవలసినదిగా పై కోర్ట్ వారు ఆదేశించారు. కావున ది: 28-08-2026 ఉదయం గం. 10-30 ని. లకు పై కోర్ట్ వారి యెదుట మీరు స్వయంగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఈ మూలంగా తెలియచేయడమైనది.

**వాయిదా : 28-08-2026**

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**

**Sri. B.SURYANARAYANA KUMAR** B.Com; BL;
**B.SAI KRISHNA KARTHIK** MBA, LLB
ADVOCATES
BSNK Law Associates
D.No:32-15-104, Flat No: 01,
Classic Towers, Ratnamamba Street, Moghalrajpuram,
Vijayawada-10
**Cell No : 9848017859, 8185956019**



**మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో**

OS.No.515/2021

Between :
State Bank Of India
R.A.C.P.C - II
Rep. by its
Chief Manager
Vijayawada
--------Plaintiff/వాది
And
Bandi Krishana Mohan Rao & other
-------Defendant/ప్రతివాదులు

**To:**
**D1**
Bandi Krishna Mohan Rao
S/o Dharma Rao
D.No.12-52, chintalapeta
Gannavaram 521101
**D2**
Bheemala Kantharao
S/o Nageswara Rao
D.No.3-75, Malapalli,
A.Konduru, Khambampadu
Post. 521227

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ది.2-09-2026 ఉదయం 10.30ని॥లకు వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా రోజున మీరు స్వయముగా గాని ప్లీడర్ ద్వారా గాని హాజరు కావలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**

**వాయిదా తేది : 02-09-2026**

**M.S.KHALID** B.Com, B.L
Advocate
ITI college Road,
Vijayawada-520 008
Cell : 9392111319



**మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా కోర్టు : విజయవాడ**

M.V.O.P No.190/2026

Between :
పడాల దీపిక మరియు 3 గురు
------పిటిషనర్స్
మరియు
తిండి వెంకటరెడ్డి మరియొకరు
------రెస్పాండెంట్స్

పైన తెలిపిన పిటిషన్‌లో మొదటి రెస్పాండెంట్ అయిన తిండి వెంకటరెడ్డి తండ్రి తిరుపతి రెడ్డి, డోర్‌నెం.30-76-11-11/3బి, కోళ్ళఫారం రోడ్డు, భవానీపురం, విజయవాడ వారి యొక్క హాజరు నిమిత్తం కోర్టు వారు సదరు కేసును ది.21-09-2026వ తేదిన వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తిండి వెంకటరెడ్డి గారు సదరు తేదిన పైన తెలిపిన కోర్టుకు స్వయముగా కాని లేక న్యాయవాది గారి ద్వారా గాని సదరు తేదిన ఉదయం 10.30 గంటలకు హాజరై పై కేసులో వారి యొక్క వాదనలు వినిపించుకోగలరు. అలా రాని యెడల, సదరు కేసులో తెలుపుకొనునది ఏమియూలేదని భావించి కోర్టు వారు మీ యొక్క పరోక్షంలో కేసుని విచారించి తీర్పు చెప్పగలరని తెలియజేయటమైనది.


శ్రీ కోర్టు వారి ఆర్డరుపై ఇవ్వబడిన నోటీసు

**వాయిదా తేదీ : 21-09-2026**

ఇట్లు
**అలూరి సుధాకరరావు**
అడ్వకేట్, విజయవాడ
సెల్ నెం.9392133535


## ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం

- స్పష్టమైన కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**హైదరాబాద్,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** దేవాదుల ప్రాజెక్టును ఏడాది లోగా వందశాతం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు జలసోద లో దేవాదుల ప్రాజెక్టు పై జరిగిన సమీక్షలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రాజెక్టు పనులను ప్రారంభం నుంచి ముగింపు వరకు సమగ్రంగా సమీక్షించి, ఎక్కడ పనులు నిలిచిపోయాయి, అందుకు కారణాలేంటి.. వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలేంటి అనే అంశాలను పాయింట్‌వారీగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సమస్య ను గుర్తించ కుండా పనులు పూర్తవుతాయి అంటూ కాలయాపన చేయడం సరికాదని, ప్రతి సమస్యకు స్పష్టమైన పరిష్కారం, బాధ్యత, గడువు నిర్ణయించాలని అధికారులకు సూచించారు. భూసేకరణ, అనుమతులు, నిర్మాణ పనులు, నిధులు, కాంట్రాక్టు ఏజెన్సీలకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం, అధికారులు, ఇంజినీర్లు, ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉన్న అధికారులతో స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు సమగ్ర సమీక్ష నిర్వహించి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.




## హనుమాన్‌జంక్షన్ ఆంజనేయస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే యార్లగడ్డ





**హనుమాన్‌జంక్షన్,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మంగళవారం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు స్వామివారి ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు, శేషవస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లపై ఆలయ అధికారులతో చర్చించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులతో కొద్దిసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్యకు ఆశావహులు



**విస్సన్నపేట,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** వార్డు స్థాయి నుండి గ్రామ స్థాయి గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ఆ సేవకులు ప్రజలలోకి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకోవడంలో మునిగిపోవడం జరుగుతుంది. గ్రామాలలో ప్రజలను కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ కొందరు హామీ ఇస్తున్నట్టు తెలుస్తోంది. ఒకవైపు స్మశాన వాటికలకు మౌలిక వస్తువులు అందించడం మరోవైపు పారిశుధ్యం డ్రైనేజీ వ్యవస్థ పటిష్టం త్రాగునీరు తదితర విషయాలలో సొంత నిధులతో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతుంది. పలు దేశాలలో ఉన్న ఎన్నారైలు తమ కుటుంబ సభ్యులను ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యాలా పథక రచన చేస్తూ తమ సంపాదనలో కొంత భాగాన్ని ప్రజాసేవకు స్థానిక మండలంలో పలు గ్రామాలలో సేవా కార్యక్రమాలకు బదిలీ చేస్తున్నట్లు సర్వత్ర వినిపిస్తోంది.

## పీఏసీఎస్ ఖాతాదారులకు వడ్డీ రాయితీ పంపిణీ



**కోడూరు,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** కోడూరు,ఆగస్టు 25: మండల పరిధిలోని విశ్వనాథపల్లి పీఏసీఎస్ పరిధిలో 2024-25 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 3 శాతం వడ్డీ రాయితీని పంపిణీ చేసినట్లు పీఏసీఎస్ అధ్యక్షులు తోట సాంబశివరావు తెలిపారు. మంగళ వారం 473 మంది ఖాతాదారులకు రూ.6,78,321 విలువగల నగదు చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు కేంద్ర ప్రభుత్వం ఈ రాయితీని అందిస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.సీఈఓ చుండూరు రమేష్, త్రిసభ్యకమిటి సభ్యులు కైతేపల్లి పానకాలరావు , విశ్వనాథపల్లి వేణు పాల్గొన్నారు.

## గౌరీ గవర సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**కిర్లంపూడి,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరీ గవర సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కోరుకొండ మండలం శ్రీరంగపట్నంలో వైభవంగా జరిగింది. జిల్లా స్థాయిలో నూతనంగా ఎన్నికైన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరీ గవర సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామం వాస్తవ్యులు శరకణం రాజబాబు ప్రమాణ స్వీకారం చేశారు. వీరితోపాటు అధ్యక్షులు, కార్యదర్శులకు ప్రమాణ స్వీకారం చేయించారు.ముఖ్య అతిథులుగా అనకాపల్లి మాజీ ఎంపీ బిశెట్టి సత్యవతి, కిర్లంపూడి మూర్తి, తనకాల నాగేశ్వరరావు హాజరయ్యారు.

## రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుంది -సెర్ప్ సీఈవో వి.కరుణ ఐఏఎస్

- చెవుటూరులో నిరుపేదలను ఏ విధంగా గుర్తించారో డ్వాక్రా సంఘాల సభ్యులను అడిగిన సెర్ప్ సీఈవో కరుణ





**జి.కొండూరు(చెవుటూరు),ఆగష్టు 25 (వార్తాప్రభ) :** పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని సెర్ప్ సీఈవో వి.కరుణ(ఐఏఎస్) అన్నారు. ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, చెవుటూరు గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (వెలుగు) ఏపీఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన గ్రామ సమైక్య సమావేశంలో సెర్ప్ (SERP) సీఈవో వి.కరుణ (ఐఏఎస్)పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈవో వి.కరుణ జీరో పవర్టీ పై అత్యంత నిరుపేదలను ఏ విధంగా గుర్తించారో డ్వాక్రా సంఘాల సభ్యుల ద్వారా తెలుసుకున్నా రు.ఈ అత్యంత నిరుపేద లకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని, మహిళలు వ్యాపార రంగాలలో రాణించాలన్నా రు.గత 15 రోజులుగా పి4 కుటుంబాల ఎంపిక జరుగుతుందని, ఈ ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని వెల్లడించారు. ముఖ్యంగా వెలుగు పథకం ద్వారా పి4 కుటుంబాలను ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు.గత ఏడాదిలో బ్యాంకు లింకేజిల ద్వారా రూ. 34 వేల కోట్లు స్వయం సహాయక సంఘాల సభ్యులు తీసుకున్నారని, అలాగే ఉన్నతి, శ్రీనిధి వంటి పథకాల ద్వారా మరో రూ. 14 కోట్లు వరకు ఇవ్వడం జరిగిందని సీఈవో కరుణ ఐఏఎస్ వెల్లడించారు. రుణాలు తీసుకున్న విధంగానే తిరిగి చెల్లింపులు కూడా అలాగే ఉన్నాయని 98 శాతం మంది రుణాలు తిరిగి చెల్లిస్తున్నారని తెలిపారు. స్వయం సహాయ సంఘాల సభ్యులు నెలవారి మీటింగులకు హాజరుకావాలని ఆమె సూచించారు.సూపర్ నారీ యాప్ ద్వారా లోన్ వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. ఇంటిని సమాజాన్ని చక్కబెట్టే సత్తా మహిళలకే ఉందని తెలిపారు.అనంతరం పి4 కుటుంబాల ఎంపికల గురించి సంఘ సభ్యులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీఈవో ఆర్. శ్రీరాములు నాయుడు, డిఆర్డిఏ పిడి నాంచార రావు,డీపీఎం సెర్ప్ కామేశ్వరి,డీపీఎం సహాయకులు లు రాజు, ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారి సాద్విక్ ,మండల సమాఖ్య ప్రెసిడెంట్ హైమావతి,గ్రామ సమాఖ్య సభ్యులు, డ్వాక్రా సంఘాల సభ్యులు, సీసీలు, వివో ఏలు పాల్గొన్నారు.

## మద్దాయికుంట పాఠశాలలో మదర్ థెరిసా జయంతి



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** మద్దాయికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విశ్వమాత మదర్ థెరిసా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు దారపురెడ్డి భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తొలుత మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు మాట్లాడుతూ.. సేవ చేయడం ద్వారా భగవంతునికి చేరువ కావచ్చని నమ్మి, ఆ సిద్ధాంతాన్ని ఆచరించి చూపిన మహోన్నత మానవతావాది మదర్ థెరిసా అని అన్నారు. పేదలు, అనాథలు, నిరాశ్రయులు, కుష్ఠు వ్యాధిగ్రస్తులకు ఆశ్రయం, ఆహారం, వైద్య సేవలు అందిస్తూ కలకత్తాలో ఆమె చేసిన సేవలు ప్రపంచవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. అవసరంలో ఉన్న వారికి కుల, మత, ప్రాంత, దేశ భేదాలు లేకుండా సేవ చేయడమే మదర్ థెరిసా జీవిత లక్ష్యమని తెలిపారు. నేటి తరం విద్యార్థులు ఆమె చూపిన సేవా మార్గంలో పయనిస్తూ, చుట్టుపక్కల బాధల్లో ఉన్న వారికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. మదర్ థెరిసాకు 1979లో నోబెల్ శాంతి బహుమతి, 1980లో భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న లభించాయని గుర్తుచేశారు. ఆమె జీవితం ప్రతి ఒక్కరికీ సేవాభావం, సహనం, మానవత్వం నేర్పుతుందని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు టి.టి. భాస్కర్, బి. జాన్సన్, డేనియల్, పి. నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడిగా వీరంకి వీరాస్వామి ఎన్నిక



**నందిగామ,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** నందిగామ నియోజకవర్గంలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంఘంలో కూడా వివాదరహితుడుగా వీరంకి వీరాస్వామి మరొక మారు నిరూపించుకు న్నారని వక్తలు కొనియాడారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంఘం కార్యాలయంలో రాష్ట్ర గౌడ సంఘ ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడిగా నందిగామ నియోజకవర్గానికి చెందిన వీరంకి వీరాస్వామిని ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా వీరాస్వామి మాట్లాడుతూ అధ్యక్ష పదవి అనేది కేవలం ఒక పదవి మాత్రమే కాదని అది మన సమాజానికి సేవ చేసే బాధ్యత అని, తమ కులంతో పాటు ఇతర కులాలను గౌరవించాలని వీరాస్వామి పేర్కొన్నారు. గౌడ కులం ఐక్యతకు అభివృద్ధికి భవిష్యత్తు తరాల సంక్షేమానికి ఎన్నిక ఎంతో ముఖ్యమైనదనీ, ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అవగాహన కల్పించి మన హక్కుల కోసం ఐక్యంగా చట్టబద్ధంగా పోరాడదాం అనీ, యువతకు విద్య,ఉద్యోగ అవకాశాలు, ఉపాధి అవకాశాలు కల్పించడానికి సంబంధిత స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి మాట్లాడి వారి సహకారం తీసుకుని కృషి చేస్తానని వీరాస్వామి అన్నారు.తన ఎన్నికకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఆర్టిసి కార్పొరేషన్ చైర్మన్ కొనకళ్ళ నారాయణకు మరియు గౌడ సంఘ వ్యవస్థాపకులు చలపాటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రామారావు, కొనకల్ల రెడ్డమ్మ మరియు శివరామకృష్ణ తదితర గౌడ సంఘ పెద్దలకు అందరికీ పేరుపేరునా హృదయపూర్వకంగా నమస్కారాలు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానుఅనీ వీరస్వామి తెలిపారు.

## కూటమి ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమంపై విస్తృత ప్రచారం



**మచిలీపట్నం,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ కరగ్రహారం గ్రామంలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. బందరు మండలం కర ఆగ్రహారం గ్రామంలోని 39, 40 బూత్‌ల పరిధిలో ఇంటింటికీ వెళ్లిన ఆయన కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, వాటి ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికీ అందేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అబ్దుల్ అజీమ్‌కు రూ.23,400 ఆర్థిక సాయం అందిన విషయాన్ని ప్రజలకు వివరించారు. పేదలు, ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని గోపు సత్యనారాయణ తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని 'గోపు' అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త తలారి సోమశేఖర్, పరసా వడ్డీ కాసులు, బత్తిన నాగరాజు, బోలెం అయోధ్య, వల్లభుని నాగుల్‌మీరా, బొర్రా రాము, ఈడే వెంకటేశ్వరరావు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల సంక్షేమానికే అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని గోపు సత్యనారాయణ పేర్కొన్నారు.

## వార్తాప్రభ కథనానికి కదిలిన అధికారులు

### తిరువూరులో హోటళ్లు, రెస్టారెంట్లపై ఆకస్మిక తనిఖీలు

- పరిశుభ్రత, ఆహార నాణ్యతపై అధికారుల ఆరా





**తిరువూరు,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** పట్టణంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లలో నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారంటూ వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. ఆహార పదార్థాల తయారీలో పరిశుభ్రత పాటించడం లేదని, వంట నూనెను పదేపదే వినియోగిస్తున్నారని, మాంసాహార పదార్థాలను నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తిరువూరు ఆర్డీవో కే. కుమార్, మున్సిపల్ కమిషనర్ కే. మనోజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది పట్టణంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లను తనిఖీ చేశారు. వంటగదులు, ఆహార పదార్థాల నిల్వ ప్రాంతాలు, ఉపయోగిస్తున్న నూనె, మాంసాహార పదార్థాల నిల్వ విధానం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. హోటళ్లలో ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలోనే తయారు చేయాలని, నాణ్యత లేని లేదా ఎక్కువ కాలం నిల్వ ఉంచిన పదార్థాలను వినియోగించరాదని అధికారులు నిర్వాహకులకు సూచించారు. వినియోగదారుల ఆరోగ్యంతో చెలగాటమాడే విధంగా వ్యవహరిస్తే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**కథనంపై స్పందించిన అధికారులు..** పట్టణంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా ప్రచురితమైన కథనంపై స్పందించి తనిఖీలు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని వారు కోరుతున్నారు. హోటల్ నిర్వాహకులు తప్పనిసరిగా పరిశుభ్రత ప్రమాణాలను పాటించాలని, ఆహార పదార్థాలను సురక్షితంగా నిల్వ చేయాలని, మున్సిపల్ నిబంధనలు, ఆహార మున్సిపల్ నిబంధన ప్రకారం ఆహార పదార్థాలు రాదు నిలవలు ఉంచినట్లు గుర్తిస్తే హోటల్ సీజ్ లైసెన్సులు రద్దు వినియోగదారుల నుండి ఎటువంటి కంప్లైంట్ వచ్చిన మళ్లీ తనిఖీలు చేపడతామని అధికారులు హెచ్చరించారు ప్రజా ఆరోగ్య భద్రతే మా లక్ష్యమని

## బండి కృష్ణయ్య వర్ధంతిని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం





**గూడూరు, ఆగష్టు 25 (వార్తాప్రభ) :** గూడూరు రెండవ పట్టణ పరిధిలోని అడివయ్యకాలనిలోగల "గాడ్ గ్రేస్ సొసైటీ"వారి అనాధశరణాలయం లోని వృద్దులకు,పిల్లలకు దివంగత బండి కృష్ణయ్య వర్ధంతిని పురస్కరించుకొని కుమారుడు శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్,మయూరి స్వీట్స్ మరియు వనజా కృష్ణ కళ్యాణ మండపం అధినేత డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించి, ఆ తదుపరి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూరపాటి రవీంద్ర బాబు మరియు ఆశ్రమనిర్వాహకులు భాషా జాన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లు ఈ నెల 28వ తేదీలోపు అభ్యంతరాలు తెలియజేయండి

**- ఎంపీడీవో పి. వెంకట్ నారాయణ**



**కోటనందూరు, రౌతులపూడి,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** కోటనందూరు మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో గల ఎస్సీ,ఎస్టీ, బీసీ ఓటర్లు ఎంత మంది ఉన్నారు,అలాగే ఇతరులు కూడా ఎంత మంది ఉన్నారు. అనేది డ్రాఫ్ట్ పబ్లికేషన్ 2026 ఎన్నికల నిమిత్తం మండల పరిషత్ కార్యాలయంలో జరిగినది. వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 28 లోపుగా మండల పరిషత్తు కార్యాలయంలో రాతపూర్వకంగా ఓటర్లు వారి వారి అభ్యంతరాలను తెలియజేయాలని మండల అధికారి పి. వెంకటనారాయణ అన్నారు. కోటనందూరు మండలంలో 3994 మంది ఓటర్లు ఉన్నారు.వీరిలో 9 వేల నూట 11 మంది ఎస్సీ ఓటర్లు, 5 0 8 మంది ఎస్టీ ఓటర్లు, 25వేల 4 వందల 25 మంది బిసి ఓటర్లు, 48 60 ఇతర ఓటర్లు వెరసి 3994 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.

## ఏపీ బిసి ఆర్థికాభివృద్ధికి కృషి సిబిసిఎన్ సి ప్రెసిడెంట్ ఎం.రత్నకుమార్

### ఘనంగా బిషప్ కౌన్సిల్ జిల్లా సమావేశం






**సామర్లకోట,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ బాప్టిస్టు సంఘ సభ్యులందరూ ఆర్థికాభివృద్ధి చెందాలని ఆ విధంగా ముందుకు తీసుకొని వెళ్ళేందుకు కృషి చేయడం జరుగుతుందని సిసిసిఎన్ సి ప్రెసిడెంట్ ముత్తాబత్తుల రత్నకుమార్ అన్నారు.స్థానిక బాప్టిస్టు సంఘంలో ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ (ఏపీబిసి) కాకినాడ జిల్లా సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సి.బి.సి.ఎన్.సి ప్రెసిడెంట్,ఏపీబిసి గౌరవ అధ్యక్షులు బిషప్ ఎం.రత్నకుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో క్రైస్తవులపై దాడులు అధికమవుతున్నాయని, వీటిని నిరోధించడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎఫ్.సి.ఆర్.ఎ. సమస్యల పరిష్కారానికి సంబంధించి ప్రభుత్వానికి విన్నపాలను త్వరితగతిన తెలపాలన్నారు. కౌన్సిల్ సభ్యులందరూ ఆర్థికంగా ఎదగడానికి ఒకరికొకరు సహకరించుకుంటూ ముందంజ వేయాలని కోరారు.సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ అధ్యక్షులు యజ్జల బాలరాజుతో పాటు ముఖ్య అతిథులు, కౌన్సిల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే డీఎన్ఆర్



**కైకలూరు,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు, శాసనసభ్యులు, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏలూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కైకలూరు మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు (డీఎన్ఆర్) పాల్గొన్నారు. అనంతరం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. పార్టీకి సంబంధించిన పలు అంశాలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**పేద విద్యార్థులకు అండగా నిలవాలి.**
**మండల విద్యాధికారి రవిందర్ రాజు**



**కూకట్ పల్లి, ఆగస్ట్25(వార్తాప్రభ):**యూత్ ఫర్ సేవా, ఓ సాఫ్ట్వేర్ సంస్థ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం పాఠశాల ఆవరణలో కూకట్ పల్లి మండల విద్యాధికారి రవీందర్ రాజు ఆధ్వర్యంలో సుమారు 400 విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ రవీందర్ రాజా మాట్లాడుతూ పేద మధ్యతరగతి చెందిన విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాల విద్యార్థులకు చేయితనందించడం అభినందనీయమన్నారు. యూత్ సామాజిక సేవా కార్యక్రమంలో ముందుండి పేద విద్యార్థులకు అండగా నిలవాలని ఆయన కోరారు. స్వచ్ఛంద సంస్థల అందించే సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా ప్రతినిధులు, సాఫ్ట్ ప్రతినిధులు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 22ఎ జీఓను రద్దు చేయకపోతే లక్ష మందితో అసెంబ్లీ ముట్టడి

**ఎమ్జే గార్డెన్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధ్యక్షతన ప్రతినిధుల సమావేశం**
**హాజరైన మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 25, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని భూములను 22ఎ నిరోధిత జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ మంగళవారం ఎమ్జే గార్డెన్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు మరియు బాధితులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు మరియు ఇతర నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాల వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి రూపాయి రూపాయి కూడబెట్టుకుని ప్లాట్లు కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకున్న సామాన్యుల మెడపై ప్రభుత్వం 22ఎ జీఓ రూపంలో కత్తి పెట్టిందని మండిపడ్డారు. ఈ జీఓ తెచ్చి ప్రజలను మోసం చేస్తూ, వారి సొమ్మును దోచుకుంటూ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు కుంట సిద్ధిరాములు మాట్లాడుతూ.. హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ పరిధిలోని 192, 193 సర్వే నంబర్ల భూములను ప్రభుత్వం 22ఎ జాబితాలో చేర్చిందని, తక్షణమే ఈ సర్వే నంబర్లను నిరోధిత జాబితా నుండి తొలగించాలని తీవ్రంగా డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 7 నుండి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల లోగా ప్రభుత్వం స్పందించి 22ఎ జీఓను తక్షణమే ఎత్తివేయాలని నాయకులు హెచ్చరించారు. లేనిపక్షంలో 22ఎ బాధితులందరినీ ఏకం చేసి, సుమారు లక్ష మందితో అసెంబ్లీని ముట్టడించి భారీ ధర్నా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం దిగివచ్చి 22ఎ జీఓను రద్దు చేసేంత వరకు ఈ ఉద్యమం ఆగేది లేదని స్పష్టం చేశారు.

# మల్కాజ్ గిరి డిగ్రీ కాలేజీలో రుతుక్రమంపై అవగాహన సదస్సు

**మల్కాజిగిరి ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి):** రుతుక్రమం పట్ల విద్యార్థినులు అపోహలు వీడి, ఆరోగ్యం--పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరి ప్రిన్సిపల్ ఆచార్య బండి రాజు సూచించారు. కళాశాలలో మంగళవారం ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, అంజనీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రుతుక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య బండి రాజు మాట్లాడుతూ రుతుక్రమం మహిళల సహజ శారీరక ప్రక్రియ అని, దీనిపై బహిరంగంగా చర్చించేందుకు విద్యార్థినులు సంకోచించాల్సిన అవసరం లేదన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. విద్యార్థినులు తమ ఆరోగ్యం పట్ల అవగాహనతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో అంజనీ ఫౌండేషన్ చీఫ్ కో-ఆర్డినేటర్ భవాని కొమరశెట్టి వక్తగా పాల్గొని రుతుక్రమ పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, అపోహల నివారణ తదితర అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మెన్‌స్ట్రువల్ కప్స్ గురించి వివరించి, వాటి ఉపయోగం, ప్రయోజనాలు, పరిశుభ్రత పాటించాల్సిన విధానం తదితర అంశాలను విద్యార్థినులకు తెలియజేశారు. అంతే కాకుండా ఇది పర్యావరణానికి కూడా హితకారి అని తెలియజేసారు. రుతుక్రమంపై ఉన్న అపోహలను తొలగించుకుని, ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సూచించారు. 'కప్ ఆఫ్ కాన్ఫిడెన్స్--ఫ్లో ఫార్వర్డ్: ఫ్రమ్ సైలెన్స్ టు స్ట్రెంగ్త్' అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు. చివరిలో విద్యార్థుల అనేక సందేహాలకు సమాధానాలను ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డా. స్వాతి నిర్వహించారు.



# బీపీ మండల్ కు ఘన నివాళి

**హైదరాబాద్ : ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ బీహార్ ముఖ్యమంత్రి, సామాజిక న్యాయ ఉద్యమ నేత బీపీ మండల్ జయంతి సందర్భంగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. వెనుకబడిన, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన బీపీ మండల్ రిజర్వేషన్ల ఉద్యమానికి మార్గ దర్శకుడిగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. బీపీ మండల్ కేవలం ఒక వ్యక్తి కాదని, ఒక ఉద్యమానికి, సామాజిక పరివర్తనకు ప్రతీక అని కుమారస్వామి అన్నారు. సామాజిక, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల సమానత్వం, హక్కుల కోసం ఆయన జీవితాంతం చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తినిస్తోందన్నారు.మండల్ కమిషన్ సిఫారసు చేసిన ఇతర వెనుకబడిన తరగతులకు (ఓబీసీ) 27 శాతం రిజర్వేషన్లు దేశ సామాజిక న్యాయ చరిత్రలో కీలక మలుపుగా నిలిచాయని తెలిపారు. ఈ సిఫారసుల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, అనంతరం కేంద్ర విద్యాసంస్థల్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయని చెప్పారు.బీహార్ ముఖ్యమంత్రిగా బీపీ మండల్ 1968 ఫిబ్రవరి 1 నుంచి మార్చి 22 వరకు స్వల్పకాలం మాత్రమే పనిచేసినా, ప్రజా జీవితంలో పదవిలో గడిపిన కాలం కంటే సమాజానికి చేసిన సేవే ముఖ్యమని కుమారస్వామి అన్నారు."రిజర్వేషన్లు రద్దు చేయాలని నినదించే ముందు, దేశంలో కుల వివక్ష, సామాజిక అన్యాయం, అవకాశాల్లో అసమానతలను తొలగించాలని డిమాండ్ చేయాలి" అని ఆయన అన్నారు. రిజర్వేషన్లు సమాజాన్ని శాశ్వతంగా విభజించేందుకు ఉద్దేశించినవి కావని, చారిత్రక సామాజిక, విద్యాపరమైన వెనుకబాటుతనాన్ని అధిగమించి వాస్తవ సమానత్వాన్ని సాధించేందుకు రాజ్యాంగం కల్పించిన సాధనమని వివరించారు. రిజర్వేషన్ వ్యవస్థలో లోపాలు ఉంటే వాటిని రాజ్యాంగబద్ధ, ప్రజాస్వామ్య మార్గాల్లో సమీక్షించి సరిదిద్దుకోవచ్చని, అయితే సామాజిక న్యాయం అనే ప్రధాన లక్ష్యాన్ని మాత్రం బలహీనపరచకూడదని ఆయన అన్నారు. బీసీ వర్గాలు బీపీ మండల్ ఆశయాల నుంచి స్ఫూర్తి పొంది "విద్య, అవగాహన, సంఘటితం" అనే సూత్రాలతో ముందుకు సాగాలని కుమారస్వామి పిలుపునిచ్చారు. వివక్ష, సామాజిక అసమానతలు లేని సమాన, సమగ్ర సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన కోరారు.



# అనురాగ్ లో ఘనంగా"ఓనం"వేడుకలు









**కాప్రా , ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి)** యెల్లారెడ్డి గూడ లో గల "అనురాగ్" మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో రంగురంగుల పూకలం పూల అలంకరణతో అలంకరించి ఘనంగా "ఓనం పండుగ" జరుపుకొన్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా బ్రహ్మశ్రీ ఉన్నికృష్ణన్ నంబూద్రి శ్రీ కాలడి ఆది శంకర మఠము మరియు డా. ఓ. యస్ వి. డీ. ప్రసాద్, ఐ.ఎ.ఎస్.రిటైర్డ్, సుహా థామస్, సీనియర్ మేనేజర్, సౌత్ ఇండియన్ బ్యాంకు పాల్గొన్నారు. అతిథులను రమా టీచర్ వేదిక మీదికి ఆహ్వానించగా మానసిక దివ్యాంగులైన విద్యార్థినులు యామిని, ఓధతి మరియు సాయి ప్రీతం పుష్ప గుచ్ఛములను ఇచ్చి స్వాగతించారు. అతిథులు అయిన బ్రహ్మశ్రీ ఉన్నికృష్ణన్ నంబూద్రి శ్రీ కాలడి ఆది శంకర మఠము మరియు డా. ఓ. యస్ వి. డీ. ప్రసాద్, ఐ.ఎ.ఎస్.రిటైర్డ్, సుహా థామస్, సీనియర్ మేనేజర్, సౌత్ ఇండియన్ బ్యాంకు, విద్యార్థులు ఉపాధ్యాయులు, తరువాడు సభ్యులు మరియు శ్రేయోభిలాషుల సమక్షంలో జ్యోతి ప్రజ్వలన కావించారు. ఈ సందర్భముగా మానసిక విద్యార్థి అయిన మమత, ప్రార్థన గీతమును ఆలపించారు. ముందుగా ప్రసన్న టీచర్ ఓనం పండుగ ప్రత్యేకతను మరియు విశిష్టతను గురించి వివరించారు. ఉన్నికృష్ణన్ నంబూద్రి మాట్లాడుతూ ఓనం పండుగ విశిష్టతను వివరిస్తూ మహాబలి చక్రవర్తి మరియు శ్రీ వామన మూర్తి ఈ భూమిపై ఉన్నప్రజలందరినీ దర్శించి వారిని ఆశీర్వదించేందుకు వచ్చిన దివ్య సందర్భమే ఓనం పండుగకు మూలమైన విశ్వాసము అని తెలిపారు. ఓనం ప్రస్తుతము కేరళము నందు రాష్ట్రీయ పండుగ అని తెలిపారు. ఇది ప్రేమ, సమానత్వము మరియు మానవతా విలువలకి ప్రతీక అని వివరించారు. ఈ అనురాగ్ ప్రత్యేక పాఠశాలలోని ప్రత్యేక పిల్లలతో ఈ వేడుకలో పాల్గొనడం సంతోషకరమని అన్నారు. డా. ఓ. యస్ వి. డీ. ప్రసాద్, ఐ.ఎ.ఎస్.రిటైర్డ్, మాట్లాడుతూ అనురాగ్ పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయుల అంకిత భావమును కొనియాడారు. ప్రత్యేక పిల్లల పట్ల వారు చూపిస్తున్న ప్రేమ, శ్రద్ధ, సహనం మరియు బాధ్యత యుతమైన సేవను ఆయన ఎంతో ప్రశంసించారు. పిల్లలను ఎంతో ఆప్యాయంగా, కుటుంభం సభ్యులుగా చూసుకుంటూ వారి అవసరాలను గుర్తించి అందిస్తున్న సేవ నిజంగా అభినందనీయమని, ఆదర్శప్రాయమని అయన కొనియాడారు. ఈ పిల్లలకోసం డా. రామ్ మరియు బింధు చేస్తున్న కృషి ఎంతో గొప్పదని ఆయన అన్నారు. ఈ పాఠశాల ఓనం వేడుకలలో పాల్గొనడం ఎంతో అందంగా వుంది అని ప్రసాద్ తెలిపారు. అదే విధంగా పాఠశాలకు డా. రామ్ కు తన సేవలు సహకారం ఎపుడు అవసరమైన తానూ అందుబాటులో ఉంటానని తెలిపారు. పిల్లల సంక్షేమానికి తన వంతు సహకారము అందించడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని తెలిపారు. సుహా థామస్, సీనియర్ బ్రాంచ్ మేనేజర్, సౌత్ ఇండియన్ బ్యాంకు, ముందుగా అందరికి ఓనం శుభాకంక్షాలు తెలిపారు. మాకు ఈ సంస్థ సౌత్ ఇండియన్ బ్యాంకు కు ఒక కుటుంబము లాంటి సంబంధమని ప్రతి నిత్యము ఉంటుందని అన్నారు. ఈ సందర్భముగా డా. రామ్, ఫౌండర్ అఫ్ అనురాగ్, మాట్లాడుతూ ప్రత్యేక శిక్షణ తో ఉపాధ్యాయులు వారి ప్రతిభను ప్రోత్సహించేలా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిలో సాంస్కృతిక అవగాహన, ఐక్యత మరియు ఆనందాన్ని పెంపొందించి వచ్చునని మరియు వివిధ పండుగలను విద్యార్థులతో కలిసి జరుపుకోవడం ద్వారా భారతదేశంలోని భిన్న సంస్కృతులు, సంప్రదాయాల పట్ల గౌరవభావాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. విద్యార్థుల భాగస్వామ్యంతో "ఓనం వేడుకలు" ఎంతో ఆనందదాయకంగా సాగాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కేరళ సంప్రదాయ దుస్తులతో ప్రదర్శించిన ఫాన్సీ డ్రెస్ అందరిని ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా కేరళ ప్రత్యేక నృత్యాలు, సోలో డాన్స్ మరియు స్కిట్ లను ఎంతో ఉత్సాహంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమమునకు విచ్చేసిన బ్రహ్మశ్రీ కె.యస్. ఉన్నికృష్ణన్ నంబూద్రి, డా. ఓ.యస్.వి.డి. ప్రసాద్, రిటైర్డ్ ఐ.ఏ.యస్, సుహా థామస్, సీనియర్ బ్రాంచ్ మేనేజర్, డా. రమా నాయర్, ముళ్ళపూడి వాసుదేవ్ నాయర్ మరియు వీణ వాసుదేవ్, డా. టి. అపర్ణ, అగ్రహారం మాణిక్య ప్రభు, కె.ఆర్. నాథన్ మరియు నిర్మల నాథన్, టి. రంగ స్వామి, సుధర్మ పొన్నప్పన్, ఉమాదేవి, తరువాడు సభ్యులు శంకరన్ నాయర్, సతీష్ నంబియార్, డా. సారిక, దీపిక మరియు జయసుధ, సిల్వర్ క్రస్ట్ లను డా. రామ్ శాలువాతో సత్కరించి మెమెంటో లను అందించారు. ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషులు, కేర్ టేకర్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి. చివరగా అందరు బింధు స్వహస్థాలతో తయారు చేసిన 26 రకాల కేరళ వంటకాలతో కూడిన ఓనం సద్య లో పాల్గొన్నారు.



# అనధికార నిర్మాణాలపై ఎన్ఫోర్స్మెంట్ ముమ్మర చర్యలు







**శేరిలింగంపల్లి,ఆగస్టు 25 (వార్తాప్రభ):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణాలపై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు చర్యలు ముమ్మరం చేశారు.కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం మూడు జోన్లలో ప్రత్యేక తనిఖీలు, కూల్చివేతలు చేపట్టారు.మొత్తం 17 అనధికార నిర్మాణాలను కూల్చివేశారు. శేరిలింగంపల్లి జోన్‌లో 7, కూకట్‌పల్లి జోన్‌లో 2, కుత్బుల్లాపూర్ జోన్‌లో 8 నిర్మాణాలను తొలగించారు.11 నోటీసులు.. 54 నిర్మాణాల గుర్తింపుఅనధికార నిర్మాణాలకు సంబంధించి 11 యూసీ నోటీసులు జారీ చేశారు.మైక్యూర్, ప్రజావాణి ఫిర్యాదులు, అధికారుల క్షేత్రస్థాయి తనిఖీల ద్వారా మరో 54 అనధికార నిర్మాణాలను గుర్తించారు.నిర్మాణాలు ప్రారంభ దశలోనే గుర్తించి నిబంధనల ప్రకారం సకాలంలో చర్యలు తీసుకునేలా అధికారులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి అనధికార నిర్మాణాలను గుర్తించాలని కమిషనర్ ఆదేశించారు.టౌన్‌ప్లానింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి నిబంధనలు ఉల్లంఘించే నిర్మాణాలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ మూడు జోన్లలో ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను నిరంతరం కొనసాగిస్తామని సీఎంసీ అధికారులు తెలిపారు.

## వార్తా ప్రభ

# హైదరాబాద్


# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు



**షాద్ నగర్, ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి)**కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ జన్మదినం సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడి కూడ రఘునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో శాలువా బొకేతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలలో అఖిలభారత యాదవ మహాసభ షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్,మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు నక్క బాల్ రాజ్ యాదవ్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పద్మారం వెంకటేష్ యాదవ్,యువత ఉపాధ్యక్షుడు జవాజి శ్రీనివాస్ యాదవ్,పర్వత్ యాదవ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాసం ప్రత్యేక పూజలు





**మల్కాజిగిరి ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి):** శ్రావణమాసం రెండవ మంగళవారం సందర్భంగా మల్కాజిగిరిలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని రకరకాల పండ్లతో తో సుందరంగా అలంకరించి భక్తిశ్రద్ధల తో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొని కుంకుమార్చనతో పాటు లలిత సహస్రనామ పారాయణం చేశారు. దీంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కుమారుడు మైనంపల్లి శివం రావు కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే మల్కాజిగిరి ఏసీపీ యాదగిరి రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ సుబ్బయ్య, కుషాయిగూడ ఏసీపీ చక్రపాణి, మల్కాజిగిరి ఇన్‌స్పెక్టర్ విజయ్, ఎస్సై గణేష్ తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలు జరుపుకోవాలి

**జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ముస్లిం పెద్దలతో డీసీపీ కోటిరెడ్డి, ఏసీపీ బాలగంగిరెడ్డి సమావేశం**
**ఊరేగింపు మార్గాన్ని స్వయంగా పరిశీలించిన పోలీస్ ఉన్నతాధికారులు**



**జగద్గిరిగుట్ట, ఆగస్టు 25, (వార్తాప్రభ) :** మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఊరేగింపు నిర్వాహకులు, ముస్లిం వర్గానికి (కమ్యూనిటీకి) చెందిన పెద్దలతో పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి (ఐపీఎస్), కుత్బుల్లాపూర్ ఏసీపీ ఏ. బాలగంగిరెడ్డితో కలిసి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌ను సందర్శించి ఈ సమావేశంలో పాల్గొన్నారు. బుధవారం నిర్వహించనున్న మిలాద్-ఉన్-నబీ ఊరేగింపుకు సంబంధించిన మార్గం, ట్రాఫిక్ మళ్లింపులు మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో, నిర్వాహకులతో వివరంగా చర్చించారు. అనంతరం ఊరేగింపు సాగే ప్రధాన మార్గాన్ని ఉన్నతాధికారులు స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఊరేగింపు అత్యంత ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా పూర్తయ్యేలా చూడాలని సంబంధిత పోలీస్ అధికారులకు డీసీపీ ఎన్. కోటిరెడ్డి, ఏసీపీ ఏ. బాలగంగిరెడ్డి సూచనలు జారీ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు నిర్వాహకులు, స్థానికులు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట ఎస్‌హెచ్‌ఓ, పోలీస్ సిబ్బంది మరియు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పొత్తులపై వైసీపీ స్టాండ్...ఏపీలో సీన్ ఇదే !

ఏపీలో కూటమి ప్రభుత్వం ఉంది. అందులో మూడు పార్టీలు ముచ్చటగా కలిసి ఉన్నాయి. బీజేపీ జనసేన టీడీపీ సఖ్యతగా రెండేళ్లకు పైగా ప్రభుత్వాన్ని నడిపిన తరువాత స్థానిక ఎన్నికలకు సన్నద్ధం అవుతున్నాయి. ఈసారి ఎక్కువ సీట్లను మిత్ర పక్షాలు అయిన జనసేన బీజేపీ కోరుతున్నాయి కానీ టీడీపీ అన్నీ ఆలోచించి ఆమోదయోగ్యమైన సర్దుబాటు చేస్తుందని అంతా ఆశిస్తున్నారు. అధిక సీట్లు మిత్రులు కోరడం సహజం అయినా ఎవరికి ఎక్కడ ఏ మేరకు బలం ఉందో చూసుకుని టీడీపీ ఇబ్బంది లేకుండా పొత్తులతో ముందుకు వస్తుందని అంటున్నారు. ప్రస్తుతం సీట్ల డిమాండ్లు మిత్రుల మధ్య వస్తున్నా చివరికి అంతా కలిసికట్టుగానే స్థానిక సంస్థల ఎన్నికల రంగంలోకి దిగుతారు అని అంటున్నారు. సో కూటమి వైపు నుంచి చీలికలు ఉండవు, ఇబ్బందులు అంతకంటే రావు అన్నది రాజకీయ విశ్లేషకులకు కూడా ఒక క్లారిటీ ఉంది. మరి విపక్షంలో ఉన్న వైసీపీ సంగతి ఏమిటి అన్నదే ఇక్కడ ప్రశ్న. 2024 ఎన్నికల్లో ఒంటరిగా వెళ్ళి మూడు పార్టీల కూటమితో తలపడి చేదు ఫలితాలను వైసీపీ మూటకట్టుకుంది. కేవలం 11 సీట్లు మాత్రమే ఆ పార్టీకి దక్కాయి. కూటమిలో విభేదాలు వస్తాయని వైసీపీ ఆలోచించినా అది జరిగేది కాదని కూడా అర్థం అవుతూనే ఉంది. మరి కూటమిని బలంగా ఉన్న పార్టీలను ఢీ కొనడం అంటే సాహసమే అన్నది కూడా తెలుస్తోంది. వైసీపీ దీని మీద ఏ రకమైన వ్యూహాన్ని ఎంచుకుంటుంది అన్నది చర్చగా ఉంది. అయితే ప్రస్తుతానికి పార్టీలో వినిపిస్తున్న దాని ప్రకారం ఒంటరిగా పోటీకే వైసీపీ మొగ్గు చూపిస్తోంది అని అంటున్నారు. ఆ మధ్య దాకా వామపక్షాలతో వైసీపీ కొత్త బంధం అంటూ వార్తలు వచ్చాయి. వారితో కలిసి ప్రజా ఉద్యమాలు చేయాలని కూడా నిర్ణయించారని కూడా ప్రచారం కూడా సాగింది. అయితే అవేమీ ఆచరణలో జరగలేదు, ప్రజా పోరాటాలలో ఎవరి దారి వారిదే అన్నట్లుగా పరిస్థితి ఉంది. పైగా వామపక్షాలతో పొత్తుల దాకా వైసీపీ రాజకీయ కథ సాగేందుకు ఆస్కారం కూడా కనిపించడం లేదని అంటున్నారు. వామపక్షాలు ప్రజా సంఘాలతో పాటు కొత్తగా పార్టీ ఏర్పాటు చేస్తామని చెబుతున్న ఏబీ వెంకటేశ్వరరావు వంటి వారితో కలిసి ఉమ్మడి వేదిక ఏర్పాటు చేయాలని చూస్తోంది అని అంటున్నారు. దాంతో ఎవరి దారి వారిది అని కూడా చెబుతున్నారు. ఇక వైసీపీ మొదటి నుంచి ఒంటరి పోరాటాన్ని నమ్ముకుంది. దాంతో అదే బాటన నడవనుంది అని అంటున్నారు. ఏపీలో కూటమికి జనాదరణ తగ్గిందని వైసీపీ పెద్దలు అంచనా వేస్తున్నారు. అంతే కాదు 2024 ఎన్నికలకు 2026లో జరిగే స్థానిక ఎన్నికలకు బాగా తేడా ఉంటుందని కూడా ఊహిస్తున్నారు. దాంతో వైసీపీ ఒంటరిగా వెళ్ళినా కూడా మంచి ఫలితాలే సాధిస్తుందని కూడా నమ్ముతున్నారు. తమకు బలం ఉన్న స్థానాలను తప్పకుండా గెలుచుకుంటామని ఇక గతంలో గట్టి పోటీ ఉన్న చోట కూడా ఈసారి తాము విజయం సాధించేలా వ్యూహాలు రచిస్తామని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో చూస్తే ఏపీలో స్థానిక ఎన్నికలు కూటమి వర్సెస్ వైసీపీగానే జరుగుతాయని అంటున్నారు. కాంగ్రెస్ కమ్యూనిస్టులు ఇతర పార్టీలు పోటీ చేసినా అసలైన రాజకీయ యుద్ధం ఈ రెండు శిబిరాల మధ్యనే ఉంటుందని అంటున్నారు. ఇక 2024 లో 56 శాతం ఓటు షేర్ సాధించిన కూటమి ఈసారి ఎంత షేర్ ని రాబడుతుంది అన్నది ఒక చర్చ అయితే వైసీపీ 40 శాతం ఓటు షేర్ మరింతగా పెరుగుతుందా లేదా అన్నది చూడాల్సి ఉంది అని అంటున్నారు.

# సర్ విచారణలో వాస్తవ నిర్ధారణకే ప్రాధాన్యం

- నోటీసులపై అత్యంత పారదర్శకంగా విచారణ
- అర్హత ఉన్న ప్రతి ఓటరు ఓటు హక్కు పరిరక్షణ
- అధికారుల సమన్వయంతో సజావుగా సర్ ప్రక్రియ..
- క్షేత్రస్థాయిలో పర్యటించిన రోల్ అబ్జర్వర్ ఎంవీ శేషగిరిబాబు



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 25 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా నోటీసులు జారీచేసిన ఓటర్లకు సంబంధించి విచారణ ప్రక్రియను అధికారులు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు కృషిచేస్తున్నారు. నోటీసులో పేర్కొన్న అంశాలను సంబంధిత ఓటర్లకు వివరించి, వారి వివరణను పూర్తిగా విని, అవసరమైన ఆధారాలు, పత్రాలను పరిశీలిస్తున్నారు. అలాగే క్షేత్రస్థాయి సిబ్బంది నిర్వహించిన పరిశీలన, సమర్పించిన నివేదికలను పరిగణనలోకి తీసుకుని వాస్తవాలను నిర్ధారించిన అనంతరం నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకుంటున్నారు. సోమవారం విజయవాడ తూర్పు నియోజకవర్గం లోని అయ్యప్ప నగర్ , మధ్య నియోజకవర్గంలోని అజిత్ సింగ్ నగర్ లో గల ఏఈఆర్ఓ కార్యాలయాల్లో ఐఏఎస్ అధికారి, రోల్ అబ్జర్వర్ ఎంవీ శేషగిరిబాబు.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎంతో కలిసి పర్యటించారు. సర్ నోటీసులపై జరుగుతున్న విచారణ ప్రక్రియను పరిశీలించారు. హియరింగ్ సమయంలో నోటీసులో పేర్కొన్న అంశాలపై వారి వివరణను పూర్తిగా వింటున్న తీరును పరిశీలించారు. ఓటర్లు సంబంధిత చిరునామాలో నివసిస్తున్నారా, రికార్డుల్లో ఏవైనా పొరపాట్లు ఉన్నాయా, అవసరమైన ఆధారాలు, పత్రాలు సమర్పిస్తున్నారా, అలాగే బీఎల్వోలు, అధికారుల ఫీల్డ్ వెరిఫికేషన్ నివేదికలను పరిగణనలోకి తీసుకుంటున్న విధానాన్ని సమీక్షించారు. గర్భిణీలు, మంచానికే పరిమితమైన వారు, ఆరోగ్య పరిస్థితుల కారణంగా విచారణకు హాజరు కాలేని ఓటర్లు, ఇతర రాష్ట్రాలు లేదా దేశాల్లో ఉన్న ఓటర్లు తదితర కేసుల్లో సంబంధిత వ్యక్తుల వాస్తవ పరిస్థితులను నిర్ధారించేందుకు అధికారులు చేపడుతున్న చర్యల గురించి అడిగారు. అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరమే నియమనిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నందున ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రక్రియలో భాగస్వాములయ్యేలా బీఎల్వోలు, క్షేత్రస్థాయి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించడమే ప్రక్రియ లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని రోల్ అబ్జర్వర్ శేషగిరిబాబు స్పష్టం చేశారు.

**1,90,348 నోటీసుల పంపిణీ:** ఇప్పటివరకు 1,90,348 నోటీసుల పంపిణీ జరగ్గా.. వీటిలో 75,471 మందికి విచారణ నిర్వహించడం జరిగింది. 58,895 మందికి విచారణ షెడ్యూలు గడువు ముగియగా విచారణ కోసం రీషెడ్యూల్ చేయడం జరుగుతోంది. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్వోలు పాల్గొన్నారు.

# గుంతల రహిత రహదారులతో పాటు పరిశుభ్రమైన నగరంగా విజయవాడను తీర్చిదిద్దాలి

**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 25 (వార్త ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరాన్ని గుంతల రహిత రహదారులతో పాటు పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ తన పర్యటనలో భాగంగా నేతాజీ బ్రిడ్జి, కృష్ణలంక, బందర్ రోడ్డు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. రహదారుల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, రహదారుల పరిస్థితి, మొక్కల సంరక్షణ తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఎక్కడా గుంతలు లేకుండా చూడాలని, గుంతల రహిత రహదారులే లక్ష్యంగా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. రహదారులపై గుంతలు లేదా ఇతర సమస్యలు గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. నగరంలోని ప్రధాన రహదారులు, సర్వీస్ రోడ్లు, వంతెనల పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రహదారుల వెంట పేరుకుపోయిన చెట్ల కొమ్మలు, ఆకులు, ఇతర వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. వ్యర్థాలు పేరుకుపోకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలను గుర్తించిన వెంటనే పరిష్కరించాలని సూచించారు. సూర్యారావుపేట ప్రాంతంలో వాల్ పెయింటింగ్స్, గ్రీనరీని పెంచడం ద్వారా నగర సౌందర్యాన్ని మరింత మెరుగుపరచాలని కమిషనర్ సూచించారు. అనంతరం కృష్ణలంక సర్వీస్ రోడ్ ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించిన ఆయన, రహదారులపై ఎక్కడా చెత్త, వ్యర్థాలు కనిపించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి వెంటనే సమస్యను పరిష్కరించాలని, నీరు నిల్వ ఉండటం వల్ల దోమల ఉత్పత్తికి అవకాశం లేకుండా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని సూచించారు.

# పేదలకు అండగా తెలుదేశం పార్టీ

**ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న**





**విజయవాడ పశ్చిమ ఆగష్టు 25 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 37వ డివిజన్ మెయిన్ రోడ్డు నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బుద్ధా వెంకన్న పాల్గొన్నారు. పేర్ల దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో బుద్ధా వెంకన్న తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి . అనంతరం డివిజన్‌లోని నిరుపేదలకు చీరలు, స్టీల్ బాక్సులు పంచిపెట్టారు, కొని జేటి రమేష్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న గారు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమన్నారు. ప్రజలు, వ్యాపారస్తులు సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం మని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడంతో పాటు, అవసరమైన వారికి పార్టీ శ్రేణులు తమ వంతు సహాయం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకమై, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని బుద్ధా వెంకన్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు అమర మురళి, కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్, నూకల నాగేశ్వరావు ఉమ్మడి చంటి, బుద్ధా వారి గుడి చైర్మన్ పిల్ల సుదర్శన్, సోలాంకి రాజు , పి బోస్ బాబు, వి వి కే నరసింహారావు, ఎమ్ జ్యోతి, ఏ లక్ష్మి, మల్లేశ్వర రావు, మల్లిఖార్జున రావు, బి మల్లేశ్వరి, టి సుబ్బారావు, ఈగల సాంబ, కే గంగాధర్ రెడ్డి, అజీజ్, కుంచం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ఘోర ఆత్మహత్య ఉదంతంపై సమగ్ర విచారణ జరిపి, దోషులకు కఠిన శిక్ష విధించాలి-దోనేపూడి శంకర్



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 25 :(వార్త ప్రభ ప్రతినిధి)**కాకినాడ జిల్లా పిఠాపురం పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబం ఎదుర్కొన్న తీవ్ర మానసిక క్షోభ, ఆత్మహత్య ఉదంతం అత్యంత దిగ్భ్రాంతికరమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు దోనేపూడి శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. బాధితురాలు సౌజన్య సూసైడ్ నోట్ ద్వారా బయటపడిన నిజాలు సమాజాన్ని తీవ్రంగా కలిచివేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి సాదిక్ అనే వ్యక్తి బాధితురాలిని ప్రైవేటు వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేస్తూ, భర్తను హతమార్చి, ఆస్తులను కాజేసి, మత మార్పిడికి ఒత్తిడి తెచ్చిన ఘటనపై ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కుల మతాలకు అతీతంగా కుల మతాలకు విచారణ త్వరగా పూర్తి చేయడం ద్వారాబాధితులకు పూర్తి న్యాయం చేయాలని ఈ దారుణానికి ఒడిగట్టిన ప్రధాన నిందితుడితో పాటు అతనికి సహకరించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని, బాధిత కుటుంబానికి తగిన న్యాయం అందించాలన్నారు. మహిళల రక్షణ చర్యలు బలోపేతం చేయటం ద్వారా ఇటువంటి అకృత్యాలు పునరావృతం కాకుండా సైబర్ బ్లాక్‌మెయిలింగ్ మరియు గృహ హింసకు గురవుతున్న మహిళల రక్షణ కోసం రక్షణ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలి. ఇలాంటి ఘోర నేరాలకు పాల్పడే (సైకో) క్రిమినల్స్‌ను చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించినప్పుడే బాధితులకు నిజమైన న్యాయం జరుగుతుందని దోనేపూడి శంకర్ స్పష్టం చేశారు.

# మద్యం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారుడు వైఎస్ జగన్ రెడ్డి - టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.ఎస్. బేగ్



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 25 :(వార్త ప్రభ ప్రతినిధి)**మద్యపాన నిషేధం చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి గతంలో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ఆ తర్వాత మద్యం విధానాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఎం.ఎస్. బేగ్ ఆరోపించారు. మద్యం తయారీ, సరఫరా, డీలర్ల నియామకం, రవాణా, హోలోగ్రామ్‌ల నిర్వహణ తదితర ప్రతి దశలోనూ అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆయన విమర్శించారు. ఈ వ్యవహారంలో వేల కోట్ల రూపాయల అవకతవకలు జరిగినట్లు దర్యాప్తు సంస్థలు వెలుగులోకి తెచ్చిన అంశాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రూ. 3500 కోట్ల మద్యం కుంభకోణం ఆరోపణలు వెలుగులోకి వచ్చినప్పటికీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయడం లేదని బేగ్ మండిపడ్డారు. తమకు అనుకూలంగా ఉన్నప్పుడు సీబీఐ విచారణ కోరడం, అదే సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆధారాలతో దర్యాప్తు చేపడితే రాజకీయ కక్ష సాధింపు అంటూ విమర్శించడం వైసీపీ నేతల ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. మద్యం విధానంలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు సంస్థలు వెలుగులోకి తీసుకొస్తున్న అంశాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బేగ్ డిమాండ్ చేశారు. చట్టం తన పని తాను చేసుకుంటుందని, మద్యం కుంభకోణం వ్యవహారంలో బాధ్యులెవరైనా విచారణను ఎదుర్కోవాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, త్వరలో వైఎస్ జగన్ రెడ్డి కూడా చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోక తప్పదని ఎం.ఎస్. బేగ్ వ్యాఖ్యానిస్తూ ఈ సందర్భంగా పత్రికా ప్రకటన విడుదల చేశారు.

# అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 25 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి మంగళవారం ఉదయం పుష్ప హోటల్ సెంటర్ లో విఎంసి రీజినల్ ఫైర్ ఆఫీసర్ సిహెచ్ రత్నబాబు ఆకస్మిక తనిఖీ నిర్వహించి అక్కడున్న ఆసుపత్రి సిబ్బందికి అగ్నిమాపక పరికరాల వాడకం పై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఎటువంటి అగ్ని ప్రమాదం జరగకుండా ఖచ్చితంగా అగ్నిమాపక చర్యలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# "సుజనా ఫౌండేషన్" ఆధ్వర్యంలో 16 మంది గర్భిణీలకు ఉచిత వైద్య పరీక్షలు.



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 25 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి "సుజనా ఫౌండేషన్" ఆధ్వర్యంలో గర్భిణీల కోసం ప్రారంభించిన ఉచిత మొబైల్ 2డీ ఎకో హెల్త్ స్క్రీనింగ్ క్యాంపులకు విశేష స్పందన లభిస్తోంది చిట్టినగర్ లోని ,సర్కిల్ వన్ కార్యాలయం వద్ద నాలుగో విడత , మంగళవారం నిర్వహించిన ఈ ఉచిత హెల్త్ స్క్రీనింగ్ లను గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ ఉచిత హెల్త్ స్క్రీనింగ్ ల ద్వారా మహిళలో గర్భధారణ సమయంలో వచ్చే గుండె జబ్బులు ముందుగానే గుర్తించి ప్రాణాంతక సమస్యలను నివారించడం సాధ్యమవుతుంది. పేద, మధ్య తరగతి మహిళలు , గర్భిణీల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఎటువంటి ఖర్చు లేకుండా అత్యాధునిక డయాగ్నస్టిక్ సేవలను పేదల ముంగిటకే చేర్చాలని "సుజనా ఫౌండేషన్" లక్ష్యంగా పెట్టుకుంది.. మధ్యాహ్నం వరకు కొనసాగిన ఈ శిబిరంలో 16 మంది గర్భిణీలకు 2డీ ఎకో మాటర్నల్ కార్డియాక్ రిస్క్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ విజయ్ సుధా,2 డీ ఏకో టెక్నీషియన్ కుసుమ ,వైద్య సేవలు అందించి గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు.. కూటమి నేతలు నాగోతి రామారావు, వేంపలి గౌరీ శంకర్, పోతినిడి లోకేష్, బీ దుర్గారావు, వై ఆనంద్, జి వాసు యు పీ హెచ్ సీ సిబ్బంది,సుజనా ఫౌండేషన్ సిబ్బంది, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు ఈ శిబిరంలో సేవలందించారు.

# వి ఎమ్ సి కమిషనర్ గారూ నగరంలో అంతర్గత రోడ్లు మాస్టర్ ప్లాన్ ప్రకారం విస్తరణ చేపట్టరూ




**విజయవాడ పశ్చిమ ఆగష్టు 25 :(వార్త ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగర్‌నగరంలో రాను రాను ట్రాఫిక్ నియంత్రణ అలివి కాని విధంగా తయారనది ముందస్తు ప్రణాళిక చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడానికి అధికారులు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా వుంది. సాంబమూర్తి రెడ్డికి అనుసంధానంగా ఉన్నపాపట్ల ల వారి వీధి నీ విఎంసి మాస్టర్ ప్లాన్ ప్రకారం 60 అడుగులు విస్తరించాలని స్థానిక నివాసితులు విఎంసి కమిషనర్కు విజ్ఞప్తి చేస్తున్నారు. ఏలూరు రోడ్డు సాంబమూర్తి రోడ్డు గుండా బి ఆర్ టి సి రోడ్ లో కి వెళ్లేందుకు పాపట్ల వారి వీధి ఈ వీధి చాలా అణువుగా ఉంటుంది. దీంతో ఏలూరు రోడ్డు కూడా వచ్చే ప్రయాణికులు వెళ్లేందుకు ఈ ఈ మార్గాన్నే రాకపోకలు సాగిస్తున్నారు. ప్రస్తుతం 18 అడుగులు మాత్రమే ఈ రోడ్డు ఉండడంతో ఉదయం పూట ఈ మార్గంలో ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగస్తులు, ట్రాఫిక్ సమస్య వల్ల పలు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ సమస్యకు తోడు ఈ రోడ్డులో ఇరువైపులా అక్రమాలకు గురైంది. ఈ వీధి గుండా వెళ్లేవారు నానా ఇబ్బందులు పడుతున్నారు. విఎంసి కమిషనర్ స్థానికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నగరాభివృద్ధిలో భాగంగా ఈ వీధిని మాస్టర్ ప్లాన్ ప్రకారం విస్తరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ వీధిని విస్తరిస్తే ట్రాఫిక్ సమస్య చాలా వరకు తగ్గిపోతుంది.

# మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ పత్రాలు అందజేత



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 25 :(వార్త ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్. ఓ. సి ) లను జారీ చేస్తున్నారు. ఎమ్మెల్యే , ఆదేశాలతో 40 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పీవీ చిన సుబ్బయ్య, టీడీపీ నాయకులు మన్నెం నారాయణ, కూటమినేతలతో కలిసి భవానిపురం, ఎన్డీయే కార్యాలయంలో బాధితులకు ఎల్ ఓ సీ పత్రాలను అందజేశారు...చిట్టినగర్ కు చెందిన బీ శ్రీనివాసరావు (58) హృద్రోగం తో బాధపడుతూ వైద్య సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 8 లక్షల 63 వేల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు. 40 వ డివిజన్ ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డులోని దేవరాజు గట్టు అంకయ్య (56) హృద్రోగం తో పాటు వైద్య సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 3 లక్షల 61 వేల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు.. కొత్తపేటకు చెందిన కొయ్య రాము (49) కాలికి గాయమై వైద్య సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 3 లక్షల 92 వేల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు.. త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు...

# పుస్తక పఠనం శ్రేష్టం



పట్టుకుంటే పుస్తకము
మారుస్తుంది జీవితము
పంచుతుంది ఆహ్లాదము
పెంచుతుంది విజ్ఞానము
పుస్తకాల పఠనంతో
ఏకగ్రత సాధనతో
ఎన్నెన్నో లాభాలు
సంతసించు హృదయాలు
పుస్తకం హస్త భూషణము
పరికింపగ ఒకనాడు
చరవాణిలో భాషణము
సర్వ నాశనం ఈనాడు
అందుకే పెరుగుతున్నాయి
ఘోరమైన నేరాలు
ప్రతినిత్యం ఘోరాలు
దారుణం జీవితాలు
అజ్ఞానం తరుమేందుకు
బ్రతుకులు బాగుపడుటకు
పుస్తక పారాయణము
చూడ ఏకైక మార్గము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# అన్నీ తెలిసి నా జీవితం నాశనం చేశారు

● అదనపు కట్నం కోసం వేధించారు ● మతం.. కొడుకు సమస్య దాచారు ● సజ్జలతో పాటు పలువురు వైసిపి నాయకులను కలిశాను అయినా న్యాయం జరగలేదు ● జోగి రమేష్ కోడలు మేఘన ● నా కూతురి గొంతు కోశారు: మేఘన తండ్రి అనంతకృష్ణ గౌడ్ ఆవేదన

**విజయవాడ, ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి):**మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్ కుటుంబ వివాదం మరో మలుపు తిరిగింది. జోగి రమేష్ సోమవారం తన కుటుంబంపై వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ మీడియా ముందుకు వచ్చిన మరుసటి రోజే ఆయన కోడలు మేఘన విలేకరుల సమావేశం నిర్వహించి తీవ్ర ఆరోపణలు చేశారు. తనకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు తెలియజేసేందుకే మీడియా ముందుకు వచ్చానని ఆమె తెలిపారు. 2025 మేలో జోగి రమేష్ కుమారుడు రాజీవ్‌తో తన వివాహం జరిగిందని మేఘన తెలిపారు. తండ్రి తన సంతోషం కోసం ఎంతో కష్టపడి పెళ్లి చేశారని, జోగి రమేష్‌పై నమ్మకంతో తమ కుటుంబం తనను వారి ఇంటి కోడలిగా పంపిందని చెప్పారు. అయితే పెళ్లయిన కొద్దిరోజులకే తనను ఇబ్బందులకు గురిచేయడం ప్రారంభించారని ఆరోపించారు.రాజీవ్‌కు ఉన్న సమస్యలు కుటుంబ సభ్యులకు ముందే తెలుసని, అయినప్పటికీ తనతో వివాహం చేయడం అన్యాయమని అన్నారు. భార్యాభర్తల మధ్య గొడవల కారణంగానే విడిపోయామని



జోగి రమేష్ చెబుతున్నారని, అసలు తమ మధ్య ఎలాంటి గొడవ జరిగిందో ఆయన చెప్పాలని మేఘన డిమాండ్ చేశారు. వాస్తవాలను పక్కదారి పట్టించేందుకే జోగి రమేష్ మీడియా ముందుకు వచ్చారని ఆరోపించారు.

**అదనపు కట్నం కోసం వేధించారు..**వివాహం అనంతరం ఎదురైన ఇబ్బందులను తన మామ, అత్తకు వివరించానని మేఘన తెలిపారు. సమస్యలను పరిష్కరించకుండా అదనపు కట్నం తీసుకురావాలని తనను వేధించారని జోగి రమేష్ కోడలు మేఘన ఆరోపించారు. రాజకీయ పలుకుబడి ఉందని, తాము చెప్పినట్లే వినాలని బెదిరించారని చెప్పారు.తాను ఎవరినైనా కలిస్తే రాజకీయంగా ఎవరో నడిపిస్తున్నారని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తన వద్ద ఇంకా చాలా ఆధారాలు ఉన్నాయని, సమయం వచ్చినప్పుడు వాటిని బయటపెడతానని చెప్పారు. న్యాయం కోసం సజ్జల రామకృష్ణారెడ్డి తోపాటు పలువురు వైసిపి నేతలను కలిశానని అయినా న్యాయం జరగదని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ను ఆశ్రయించమని కుటుంబ సమస్య కాబట్టి పెద్దలలో పరిష్కారం చేసుకోవాలని సూచించారని తెలిపారు. తన జీవితాన్ని రాజకీయంగా వాడుకోవడానికి చూస్తున్నారని మండిపడ్డారు.

## పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి

**ప్రజలు కొనేటట్టు లేరు తినేటట్టు లేరు - అచ్ఛే దిన్ ఇదినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సిఐటియు ప్రశ్న ... ?**

**సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25(వార్తా ప్రభ ప్రతినిధి):** పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు కందిపప్పు -150/రూ , వంటనూనె - 200/- రూ బియ్యం కేజీ - 70/- రూ ఇంటి అద్దెలు , కరెంట్ బిల్లులు స్కూల్ ఫీజులు , పాలు , గ్యాస్ ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ జీవనమే ప్రశ్నగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అచ్ఛే దిన్ ఇదినా మోఢీ జీ అని ప్రశ్నించారు ... తక్షణమే పెరిగిన ధరలు తగ్గించాలని , మరోపక్క పెరుగుతున్న ధరలతో పాటు కార్మికుల జీతాలు పెంచాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలు కార్మికులు ప్రస్తుత ధరలు ఆకాశం నిండుతున్న కాలంలో ఏమి కొనేటట్టు ఏమి తినేటట్టు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు జీతం బెత్తెడు - కుటుంబ పోషణకు ఖర్చులు బోలెడు అవుతున్నాయని ధరలు నియంత్రించకపోతే కార్మికుల ప్రజలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చిరిచించారు. ధరల పెరుగుదల సమస్యపై కొండపల్లి సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బ్యాంక్ సెంటర్ వద్ద ఆందోళన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు ఏ విట్టల్ రావు , సిఐటియు ఉపాధ్యక్షులు ఈ కొండలరావు ఎస్ పాపయ్య , బాడిశ వెంకటేశ్వరరావు ... అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు కొండపల్లి టౌన్ నాయకులు ప్రియదర్శిని , మహాలక్ష్మి , సుకన్య, మరియమ్మ,ఆశా వర్కర్స్ యూనియన్ పీహెచ్ లీడర్ ఉషా , రమాదేవి , నిర్మల మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ జి సురేష్, నాయకులు సూర్యలక్ష్మి , నాని ,నాగమణి, ఫణేంద్ర ఆర్సిఎం కాలనీవాసులు దుర్గ , రమణ , సుజాత ,నాగమణి , దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ కు జోగి కుటుంబం

**గృహ హింస, హత్యాయత్నం, వరకట్న వేధింపుల కేసులో హాజరు**

**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 25 (వార్తా ప్రభ ప్రతినిధి):** గృహ హింస, హత్యాయత్నం, వరకట్న వేధింపుల కేసులో మాజీ మంత్రి, వైసీపీ మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ కుటుంబం మంగళవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు హాజరైంది. తనను అత్తింటి వారు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని, హత్యాయత్నం చేశారని జోగి రమేష్ కోడలు మేఘన జూలై 24న ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మేఘన భర్త రాజీవ్, మామ జోగి రమేష్, అత్త శకుంతల, ఆడపడుచు రేష్మ ప్రియాంక, మరిది రోహిత్, జోగి సోదరుడు రాము, అతని కుమారులు రాకేష్, పండు, జోగి బావమరిది సువర్ణకంటి స్వామి, రమా, సాయి మొత్తం 11 మందిపై 498 (ఏ), 417, 307 ఐపీసీ రెడ్ విత్ 34 ఐపీసీ సెక్షన్ 3 అండ్ 4 ఆఫ్ డీపీ యాక్ట్ కింద స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో అరెస్టు కాకుండా ముందస్తు బెయిల్ కోసం జోగి కుటుంబం కోర్టును ఆశ్రయించింది. ఇటీవల కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసులో మొత్తం 11 మంది నిందితులు పోలీస్ స్టేషన్ కు హాజరై ష్యూరిటీలు సమర్పించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎ.సుబ్రహ్మణ్యం నిందితులతో సంతకాలు చేయించి స్టేషన్ బెయిల్ పై పంపించేశారు.

## సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలి

**డీసీపీ జి.రామకృష్ణ**

**దాములూరు గ్రామంలో పోలిసుల పల్లె నిద్ర**




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25(వార్తా ప్రభ ప్రతినిధి):** సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని డీసీపీ జి.రా మకృష్ణ సూచించారు. మండల పరిధిలోని దాములూరు గ్రామంలో సైబర్ నేరాల నివారణపై ఇబ్రహీంపట్నం పోలీ సులు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సోమవారం రాత్రి ఆయన పాల్గొని ప్రసంగించారు. సైబర్ మోసగాళ్ల మాటలు నమ్మి తమ బ్యాంకు వివ రాలు ఎవరితో పంచుకోవద్దని చెప్పారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్ల రోజుకో కొత్త పద్ధతిలో ప్రజలను మోసం చేస్తున్నారని వివరించారు. ముఖ్యంగా బ్యాంక్, పోలీస్ అధికారులు, టెలికామ్ సిబ్బంది పేర్లతో ఫోన్లు చేసి తమ 5 ఓటీపీ, ఏటీఎం పిన్, తదితర వివరాలు అడిగే వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీపీ దుర్గారావు, సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ రాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటికకు కోటి 80 లక్షల రూపాయలు నిధులు మంజూరు...

**27 న పనులు ప్రారంభం**

**ఎంపీ ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు తెలిపిన కమిటీ**



**పెడన ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి)** సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పట్టణంలోని హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి కోటి 80 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి. హడ్కో నుంచి సి ఎస్ ఆర్ నిధులు ను ఎంపీ బాలసౌరి విడుదల చేయించారు. బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు నాయకత్వంలో అభివృద్ధి కమిటీ సభ్యులు శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ దృష్టికి ఈ సమస్యలను పలు దఫాలుగా తీసుకువెళ్లారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేశారు. దాదాపు 25 వేల మందికి ఈ స్మశాన వాటిక ఉపయోగపడనుంది.కాగిత ప్రొదబలంతో ఎంపీ ఈ నిధులను మంజూరు చేయించారు. ఈనెల 27వ తేదీన ఉదయం పనులు ప్రారంభం కానున్నాయి అని వేణుగోపాలరావు మంగళవారం నాడు దేవాంగ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఇప్పటికే విరాళాల రూపంలో దాదాపు రెండు కోట్ల రూపాయలు వచ్చాయని చందన నారాయణరావు తెలిపారు. హిందువులు తమ హక్కును సాధించుకున్నారని బళ్ళ ప్రసాద్ అన్నారు. మంజూరుకు సహకరించిన ఎంపీ ఎమ్మెల్యేలతో పాటు వేణుగోపాలరావులతో పాటు మున్సిపల్ కమిషనర్ కొండయ్య ఏ ఈ రామాంజనేయులు కు కూడా కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో యక్కల శ్యామలయ్య పిచ్చుక కోటేశ్వరరావు వాసా సాంబశివరావు బొడ్డు దీక్షా నందుడు ఊటుకూరి ప్రకాశరావు తోట పైడేశ్వరరావు యక్కల బసవ యర్రా రాజా కమ్మగంటి బాబు తమ్మా భీమయ్య కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ తవ్వకాలకు మండవల్లి రెవెన్యూ అధికారుల అడ్డుకట్ట!



**మండవల్లి ఆగస్టు 25 (వార్తా ప్రభ)** మండవల్లి మండలం చింతపండు గ్రామం దెయ్యంపాడు పరిధిలోని కొల్లేరు అభయారణ్యం సరిహద్దుల్లో డీ-ఫామ్ పట్టా భూముల పేరుతో జరుగుతున్న అక్రమ తవ్వకాలను రెవెన్యూ అధికారులు నిలుపుదల చేశారు.కొల్లేరు సరస్సు పరిధికి ఆనుకుని భారీ ప్రొక్లైన్లతో తవ్వకాలు జరుగుతున్నాయన్న సమాచారంతో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తవ్వకాలను ఆపించారు. గ్రామ రెవెన్యూ అధికారి యువరాజ్ వీఆర్వో సంఘటన స్థలాన్ని పరిశీలించి తవ్వకాలను నిలుపుదల చేశారు.పట్టా భూమి హద్దులు, అభయారణ్యం సరిహద్దులు, తవ్వకాలకు సంబంధించిన అనుమతులపై పూర్తి వివరాలను పరిశీలించాల్సి ఉంది.ఒక ఎకరం డీ-ఫామ్ పట్టా భూమి పేరుతో పరిమితులు దాటి తవ్వకాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు రావడంతో అధికారులు స్పందించి తవ్వకాలను నిలుపుదల చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది.కొల్లేరు అభయారణ్యం సరిహద్దుల్లో భవిష్యత్తులో కూడా ఇలాంటి అక్రమ తవ్వకాలు జరగకుండా రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్థానికులు కోరుతున్నారు. పట్టా భూమి హద్దులు, అభయారణ్యం సరిహద్దులపై సమగ్రంగా సర్వే నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నారు.

## నందమూరు పంచాయతీ లో ఇంటింటికీ తెలుగుదేశం పాల్గొన్న కృష్ణప్రసాద్



**పెడన ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెడన మండలం నందమూరు పంచాయితీ కోటవానిపాలెం గ్రామంలో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మంగళవారం పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ రెండేళ్లలో జరిగిన ప్రగతిని ప్రజలకు వివరించారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ అందించారు. ఈ కార్యక్రమంలో నందమూరు బ్యాంక్ ప్రెసిడెంట్ మన్నే శ్రీనివాసరావు జడ్పీటీసీ అర్జా నగేష్ శలపాటి ప్రసాద్ కట్టా సురేంద్ర మురాల ఫనీంద్ర పరసా నాగరాజు పాలకేంద్రం అధ్యక్షులు నెక్కంటి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ -2026)పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 25 :(వార్త ప్రభ ప్రతినిధి)** 80-- విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ --2026) ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం ఉదయం విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమిషనర్ గారి చాంబర్ వద్ద గల సమావేశం రూమ్ లో సెంట్రల్ ఈఆర్వో మరియు విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, సర్ --2026లో భాగంగా చేపట్టిన ఇంటింటి సర్వే, ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రచురణ, క్లెయిమ్స్--అభ్యంతరాల స్వీకరణ, విచారణ, పరిష్కారం తదితర అంశాలపై వివరించారు. క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణకు 30 ఆగస్టు 2026 వరకు గడువు ఉన్నందున, అర్హత కలిగిన ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకోవాలని, అవసరమైన సవరణలు లేదా అభ్యంతరాలను నిర్ణీత విధానంలో సమర్పించాలని కమిషనర్ సూచించారు. ఎస్ ఐ ఆర్ 2026 లో భాగంగా బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా వారి పత్రాలు అన్నారు.ఈ ఆర్ ఓ , ఏ ఈ ఆర్ ఓ లాగిన్లలో ఇప్పటివరకు 8,900 హియరింగ్స్ పూర్తయినట్లు కమిషనర్ తెలిపారు. పూర్తయిన హియరింగ్స్‌కు సంబంధించిన వివరాలను సిస్టమ్‌లో సక్రమంగా నమోదు చేసి, మిగిలిన పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కొంతమంది బి ఎల్ ఓ లు ఇప్పటికీ ఎన్ న్యూ మరేషన్ ఫారాలను సేకరించలేదని పార్టీ ప్రతినిదులు సమావేశంలో ఈఆర్వో దృష్టికి తీసుకురాగా ఫారాల సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కమిషనర్ ఆదేశించారు.ఓటర్ల వివరాల్లో గుర్తించిన 9 డిస్క్రెపెన్సీలు మరియు సుమారు 36,000 వ్యాకరణ/స్పెల్లింగ్ తప్పుల స్థితిని కూడా సమావేశంలో సమీక్షించారు. సంబంధిత ఓటర్ల నుంచి అవసరమైన ఆధారాలు సేకరించి వివరాలను ధృవీకరించాలని, బి ఎల్ ఓ లు అవసరమైన డిక్లరేషన్లు సమర్పించాలని, ఏఈఆర్ ఓ క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.అలాగే సర్ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో గుర్తించిన అసంపూర్ణ సమాచారం, వివరాల్లో వ్యత్యాసాలు, నమోదు చేసిన డేటాలోని తప్పులను ఆర్వోలు క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత రికార్డులతో సరిపోల్చి అవసరమైన సవరణలు చేయాలని సూచించారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా మరియు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బి ఎల్ ఓ లు, ఆర్వోస్ మరియు సంబంధిత అధికారులు సహకరించాలని ఈఆర్వో మరియు విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం కోరారు.ఈ సమావేశంలో ఏ ఈ ఆర్ ఓ లు కె. దుష్యంత్, కె. ప్రభుదాస్, కె. లక్ష్మి, మరియు రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎస్ ఏ అన్సారీ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ), ఎన్ వీరభద్రరావు (కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా), బి రమణ (సిపిఐ(ఎం )), ఎన్ వెంకట్ భారతీయ (జనతా పార్టీ), ఎం సాంబశివరావు (టిడిపి), జి సుందర్ పాల్ (వైఎస్ఆర్సిపి), బి వంశీకృష్ణ (జనసేన పార్టీ), పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా

**కార్యకర్తల సంక్షేమానికి తెదేపా ప్రాధాన్యం : - మంత్రి వాసంశెట్టి సుభాష్**

**రామచంద్రపురం:ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును మంత్రి సుభాష్ అందజేశారు. రామచంద్రపురం మండలం కందులపాలెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వినకోటి స్టాలిన్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ నేపథ్యంలో టీడీపీ సభ్యత్వం ద్వారా లభించే ప్రమాద బీమా కింద మంజూరైన రూ.5 లక్షల చెక్కును స్టాలిన్ భార్య అనూషకు మంగళవారం మంత్రి సుభాష్ తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. టీడీపీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలను ఆదుకునేందుకు పార్టీ రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తోందన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.కార్యకర్త కష్టాల్లో ఉంటే పార్టీ కుటుంబంలా అండగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. కోటి మందికి పైగా సభ్యులతో బలమైన కుటుంబంగా ఉన్న తెలుగుదేశం




పార్టీ, కార్యకర్తలకు కష్టకాలంలో భరోసాగా నిలుస్తోందన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రమాద బీమా కార్యక్రమాన్ని అమలు చేయడం అభినందనీయమన్నారు.ప్రమాద బీమా ద్వారా స్టాలిన్ కుటుంబానికి కొంతమేర ఆర్థిక భరోసా లభిస్తుందని మంత్రి సుభాష్ అన్నారు. కార్యకర్తల సంక్షేమం, వారి కుటుంబాల భద్రత కోసం టీడీపీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, టీడీపీ మహిళా నాయకురాలు వయిట్ల గజలక్ష్మి, పలివెల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ● రూ.60 లక్షలతో జి.కొండూరు,కొత్తూరు రహదారి అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ● 900 మీటర్ల మేర రహదారి నిర్మాణానికి శంకుస్థాపన



**జి.కొండూరు :ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి)**రహదారుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అన్నారు.జి.కొండూరు గ్రామం పులివాగు వంతెన నుంచి జి.కొండూరు శివారు కొత్తూరు గ్రామం వరకు 900 మీటర్ల పొడవునా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారుల బలోపేత ప్రాజెక్ట్ నుంచి మంజూరైన రూ.60 లక్షలతో నిర్మించనున్న రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ జి.కొండూరు--కొత్తూరు మార్గంలో రహదారి నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు.త్వరలోనే జి.కొండూరు స్మశానవాటి కకు వెళ్లేందుకు పులివాగుపై వంతెన నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేస్తామన్నారు.మైలవరం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన రహదారులను గుర్తించి దశలవారీ గా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.అయితే ఈ పంచాయితీ రాజ్ రహదారి ఆక్రమణకు గురైందని స్థానిక టీడీపీ నేతలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.వెంటనే ఎమ్మెల్యే సర్వే చేయించాలని జి.కొండూరు తహశీల్దార్ లి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ, ఎంపీడీవో బొజ్జ గాని శ్రీనివాసరావు,తహశీల్దార్ రిబ్కారాణి, అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఐడీసీ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని,జి.కొండూరు మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు,లంక నాగేశ్వరరావు,గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), అంకెం సురేష్, పచ్చిగోళ్ళ బాలకృష్ణ, ఉయ్యూరు నరసింహా రావు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పజ్జూరు రవి కుమార్ (వెంకయ్య),పటా పంచలు నరసింహారావు, బాదినేని సీతారామ రాజు, పిఏసిఎస్ చైర్మన్ పజ్జూరు శ్రీనివాసరావు,వివిధ గ్రామాల నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే డీఎన్ఆర్



**కైకలూరు ఆగస్టు 25 (వార్తా ప్రభ)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు, శాసనసభ్యులు, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఏలూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కైకలూరు మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు (డీఎన్ఆర్) పాల్గొన్నారు. అనంతరం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. పార్టీకి సంబంధించిన పలు అంశాలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం

**చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**చెప్పుకోలేక ప్రచారంలో వెనకబడ్డాం**
**- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**




**కర్నూలు ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా మంత్రాలయంలో మంగళవారం నాడు సహచర మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి మంత్రి గొట్టిపాటి మినిస్టర్స్ అవుట్ రీచ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా మంత్రాలయ రాఘవేంద్రస్వామి ఆలయానికి చేరుకుని మంత్రులు ఇరువురూ స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం మంత్రాలయంలో పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత సోలార్ రూఫ్ టాప్ యూనిట్లను ప్రారంభించారు. ప్రజలను స్వయంగా కలుసుకున్నారు. విద్యుత్ రంగంలో ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు. వారి నుంచి సూచనలు, సలహాలనూ స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. కూటమి రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. స్థానిక సంస్థల్లో నూరు శాతం విజయం సాధిస్తే అది తమతో పాటు ప్రభుత్వానికి, కూటమి శ్రేణులకు కొండంత ధైర్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రెండేళ్లలో ఎన్నో మంచి పనులు చేసినప్పటికీ వాటిని ప్రజలకు వివరించడంలో ఇంకా వెనుకబడే ఉన్నామని మంత్రి అన్నారు. తాము పనిచేసినా చెప్పుకోలేకపోతున్నామని, వైసీపీ నేతలు పనిచేయకపోయినా చెడు ప్రచారానికి దిగుతున్నారని విమర్శించారు. డీఎస్సీపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కూటమి కార్యకర్తలపై ఉందన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో పేదల పెన్షన్‌ను రూ.వెయ్యి పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు ఒక్క సంతకంతో పేదల పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచారని గుర్తు చేశారు. డయాలసిస్ రోగులకు నెలకు రూ.10 వేల చొప్పున, మంచానికే పరిమితమైన దీర్ఘకాలిక రోగులకు రూ.15 వేల చొప్పున పెన్షన్ ను ప్రభుత్వం అందిస్తోందని ఆయన వివరించారు. నిరుద్యోగులకు ఎప్పుడూ లేని విధంగా మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు ఒక్క శాతం కూడా మంచి చేయని జగన్ డిఎస్సీపై అసత్య ప్రచారాలు చేస్తున్నా ఒక్కరు కూడా సరిగా ఖండించడం లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు.

**విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం...** మంత్రాలయం నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఇప్పటికే 33/11 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు చేశామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. త్వరలో రూ.65 కోట్లతో 132 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడతున్నామని, ఇందుకు అవసరమైన భూసేకరణ కూడా పూర్తయిందన్నారు. ఆర్‌డీఎస్ఎస్ పథకం కింద రూ.7 కోట్లతో నియోజవర్గంలో విద్యుత్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన 2,000 మంది లబ్ధిదారులకు సుమారు రూ.25 కోట్ల వ్యయంతో సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లను ఉచితంగా అందించామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన మంచితో పాటు విద్యుత్ రంగంలో చేపడుతున్న సంస్కరణలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించి, స్థానిక ఎన్నికల్లో కూటమి విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని గొట్టిపాటి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల్లో విజయం సాధించే వరకూ కూటమి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తి నాగరాజు, ఎమ్మెల్యేలు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, అశోక్ రెడ్డి, టీడీపీ నాయకులు నాగార్జున రెడ్డి, గుడిసె కృష్ణమ్మతో పాటు స్థానిక కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# సాధారణ ఉద్యోగి... అసాధారణ విజయం...

**- జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు సతీష్ ఎంపిక...**



**గుడ్లవల్లేరు:ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి)** జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు మండల కేంద్రంలోని పోస్టాఫీసులో పోస్టల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.నాగ సతీష్ ఎంపికయ్యారు. ఈ విషయాన్ని పోస్టల్ సూపరెంటెండెంట్ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి సెలక్షన్స్ ట్రయల్స్‌లో సతీష్ అద్భుతమైన ప్రతిభ కనబరిచారన్నారు. ఈ ఏడాది అక్టోబర్ నెలలో 13నుండి 16వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ లక్నో నగరంలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున సతీష్ బరిలోకి తలపడనున్నారని వెల్లడించారు. రాబోయే లక్నోలో జాతీయ పోటీల్లో సతీష్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజయం సాధిస్తారని పేర్కొన్నారు. తద్వారా మచిలీపట్నం డివిజన్‌కి దేశంలోనే మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా సతీష్‌ను సూపరెంటెండెంట్ శ్రీనివాస్, పోస్ట్ మాస్టర్ రాజ్‌కుమార్, సిబ్బంది అభినందనలు తెలియజేశారు

# కుర్రగట్టు అంజన్న స్వామి ఆలయంలో ఘనంగా మహా అన్నప్రసాద కార్యక్రమం

**మందమర్రి ఆగష్టు 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మందమర్రి మండలంలోని కుర్రగట్టు అంజన్న స్వామి దేవాలయంలో ప్రతి నెల చివరి మంగళవారం నిర్వహించే మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# చిన్నారుల సమగ్ర అభివృద్ధికి 'జ్ఞానజ్యోతి' శిక్షణ

**- అంగన్వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణపై అవగాహన**



**చంద్రగిరి, ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి)** అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు నాణ్యమైన, విలువలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించడంతో పాటు, అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసి జాతీయ విద్యా విధానం లక్ష్యాలను సాధించడమే ప్రధాన ఉద్దేశ్యంగా 'జ్ఞానజ్యోతి' శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో గర్భధారణ దశ నుంచి శిశువు జననం, ఎదుగుదల, అభివృద్ధి వరకు తల్లి, శిశువులకు అవసరమైన సమతుల్య పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, సంరక్షణ వంటి అంశాలపై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సరైన పోషకాహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన ఎదుగుదలకు బలమైన పునాది వేయవచ్చని వివరించారు. చిన్నారుల సంపూర్ణ అభివృద్ధి కోసం ఆటలు, పాటలు, కథలు, సంభాషణలు, సృజనాత్మక కార్యకలాపాల ద్వారా భాషా నైపుణ్యాలు, పదజాలం, అంకెలు, సంఖ్యా భావన, ఆలోచనా శక్తి, సామాజిక, భావోద్వేగ నైపుణ్యాలను ఆనందదాయకంగా అభివృద్ధి చేసే పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ఆటల ద్వారా అభ్యసనం, అనుభవాత్మక అభ్యసనం, పాఠశాల సిద్ధత వంటి అంశాలపై ప్రాయోగిక అవగాహన కల్పించారు. ఆగస్టు 11 నుంచి 13 వరకు మూడు రోజుల పాటు, అలాగే ఆగస్టు 22, 24, 25 తేదీల్లో నిర్వహించిన ఈ శిక్షణ మొత్తం ఆరు రోజుల పాటు కొనసాగింది. తల్లిదండ్రుల భాగస్వామ్యం, ఇంటి వద్ద పిల్లలకు అభ్యసన వాతావరణం కల్పించడం వంటి అంశాలపై కూడా మార్గదర్శకాలు అందించారు. మండల విద్యాశాఖ అధికారులు లలితకుమారి, భాస్కర్‌బాబు, సీడీపీఓ ప్రదీప్ ఆధ్వర్యంలో, సూపర్‌వైజర్లు ఉషారాణి, ధన, రిసోర్స్ పర్సన్స్ పాకీజా, నాగరాజు, వెంకట నాగులు సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

# సర్ విచారణలో వాస్తవ నిర్ధారణకే ప్రాధాన్యం

**- నోటీసులపై అత్యంత పారదర్శకంగా విచారణ- అర్హత ఉన్న ప్రతి ఓటరు ఓటు హక్కు పరిరక్షణ**
**- అధికారుల సమన్వయంతో సజావుగా సర్ ప్రక్రియ..- క్షేత్రస్థాయిలో పర్యటించిన రోల్ అబ్జర్వర్ ఎంవీ శేషగిరిబాబు**







**విజయవాడ, ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా నోటీసులు జారీచేసిన ఓటర్లకు సంబంధించి విచారణ ప్రక్రియను అధికారులు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు కృషిచేస్తున్నారు. నోటీసులో పేర్కొన్న అంశాలను సంబంధిత ఓటర్లకు వివరించి, వారి వివరణను పూర్తిగా విని, అవసరమైన ఆధారాలు, పత్రాలను పరిశీలిస్తున్నారు. అలాగే క్షేత్రస్థాయి సిబ్బంది నిర్వహించిన పరిశీలన, సమర్పించిన నివేదికలను పరిగణనలోకి తీసుకుని వాస్తవాలను నిర్ధారించిన అనంతరం నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకుంటున్నారు. సోమవారం విజయవాడ తూర్పు నియోజకవర్గంలో అయ్యప్పనగర్, మధ్య నియోజకవర్గంలో అజిత్‌సింగ్ నగర్‌లోని ఏఈఆర్‌వో కార్యాలయాల్లో ఐఏఎస్ అధికారి, రోల్ అబ్జర్వర్ ఎంవీ శేషగిరిబాబు.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎంతో కలిసి పర్యటించారు. సర్ నోటీసులపై జరుగుతున్న విచారణ ప్రక్రియను పరిశీలించారు. హియరింగ్ సమయంలో నోటీసులో పేర్కొన్న అంశాలపై వారి వివరణను పూర్తిగా వింటున్న తీరును పరిశీలించారు. ఓటర్లు సంబంధిత చిరునామాలో నివసిస్తున్నారా, రికార్డుల్లో ఏవైనా పొరపాట్లు ఉన్నాయా, అవసరమైన ఆధారాలు, పత్రాలు సమర్పిస్తున్నారా, అలాగే బీఎల్‌వోలు, అధికారుల ఫీల్డ్ వెరిఫికేషన్ నివేదికలను పరిగణనలోకి తీసుకుంటున్న విధానాన్ని సమీక్షించారు. గర్భిణీలు, మంచానికే పరిమితమైన వారు, ఆరోగ్య పరిస్థితుల కారణంగా విచారణకు హాజరు కాలేని ఓటర్లు, ఇతర రాష్ట్రాలు లేదా దేశాల్లో ఉన్న ఓటర్లు తదితర కేసుల్లో సంబంధిత వ్యక్తుల వాస్తవ పరిస్థితులను నిర్ధారించేందుకు అధికారులు చేపడుతున్న చర్యల గురించి అడిగారు. అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరమే నియమనిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నందున ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రక్రియలో భాగస్వాములయ్యేలా బీఎల్‌వోలు, క్షేత్రస్థాయి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించడమే ప్రక్రియ లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని రోల్ అబ్జర్వర్ శేషగిరిబాబు స్పష్టం చేశారు.

**1,90,348 నోటీసుల పంపిణీ:** ఇప్పటివరకు 1,90,348 నోటీసుల పంపిణీ జరగ్గా.. వీటిలో 75,471 మందికి విచారణ నిర్వహించడం జరిగింది. 58,895 మందికి విచారణ షెడ్యూలు గడువు ముగియగా విచారణ కోసం రీషెడ్యూల్ చేయడం జరుగుతోంది. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో వెన్నెల శ్రీను, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# సాధిక్‌ను కఠినంగా శిక్షించాలి -కలెక్టర్‌ను కలిసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

**నిందుతుని తరుపున వాధించవద్దు**
**బార్ అసోసియేషన్ కు విజ్ఞప్తి**



**కాకినాడ: ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి)** సంచలనం సృష్టించిన పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసులో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండు చేస్తూ కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌ను కలిశారు. నూకరాజు మనవడు రిలయన్స్ కార్తీకేయ రెడ్డితో కలిసి కలెక్టరేట్‌కు వెళ్లిన ఎంపీ, బాధిత బాలుడికి భద్రత కల్పించాలని, వారి కుటుంబ ఆస్తులను పరిరక్షించాలని, సమగ్ర దర్యాప్తు జరపాలని కోరుతూ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ నిందితుడిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు సాధిక్ వేధింపులే కారణమని, కెనడా నుంచి తెచ్చిన విషపూరిత పౌడర్‌ను ప్రొటీన్ షేక్స్‌లో కలిపి హత్యలకు పాల్పడ్డాడని ఆరోపించారు. తల్లి సౌజన్య రాసిన లేఖలో సాధిక్ పెట్టిన శారీరక,మానసిక వేధింపులు, 24 గంటల ఫోన్ ట్రాకింగ్, మతమార్పిడి ఒత్తిడుల వివరాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇంట్లో దేవుడి ఫొటోలు తొలగించి, ఖురాన్ చదవాలని, నమాజ్ చేయాలని బెదిరించాడని వివరించారు. పిల్లలను అడ్డం పెట్టుకుని తల్లులను టార్గెట్ చేస్తూ పక్కా ప్రణాళికతో సాగించిన కుట్ర ఇదని ఆయన విమర్శించారు. నూకరాజు కుటుంబానికి చెందిన పూర్తి ఆస్తులు బాలుడు కార్తీకేయ రెడ్డికే దక్కేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు ఎంపీ తెలిపారు. అలాగే,సాధిక్ వద్ద కోచింగ్ తీసుకున్న మిగతా పిల్లల పరిస్థితిపై విచారణ జరిపి వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలని, ఈ కేసును సీబీఐకి అప్పగించి నిందితుడికి ఉరిశిక్ష పడేలా చూడాలని డిమాండు చేశారు. నిందితుడి తరుపున ఎవరూ వాదించవద్దని బార్ అసోసియేషన్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం బాలుడు కార్తీకేయ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తన కుటుంబానికి జరిగిన ఘోరాన్ని వివరించి కన్నీటిపర్యంతమయ్యాడు. ?తాను మూడో తరగతిలో రైఫిల్ షూటింగ్ నేర్చుకుంటున్న సమయంలో సాధిక్ కోచ్‌గా పరిచయమై తమ కుటుంబంలోకి ప్రవేశించాడని తెలిపాడు. ?తన తల్లి సౌజన్యను ప్రతిరోజూ చిత్రహింసలకు గురిచేసేవాడని,తండ్రికి ప్రొటీన్ షేక్‌లో కెమికల్ కలిపి ఇచ్చి కిరాతకంగా చంపేశాడని ఆరోపించాడు. ?ఈ విషయాలు బయటకు చెబితే ఉగ్రవాదులకు అమ్మేస్తానని బెదిరించేవాడని, కుటుంబాన్ని నాశనం చేసి తనను అనాథను చేశాడని,ప్రస్తుతం బయటకు రావాలంటేనే తీవ్ర భయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు),కౌడ చైర్మన్ తలాటం సత్య తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరులో అనామలీస్ హియరింగ్...



**గుడ్లవల్లేరు :ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండల కేంద్రంలో నిర్వహించిన అనామలీస్ హియరింగ్ కార్యక్రమంలో మంగళవారం ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పాల్గొని హియరింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అనామలీస్‌కు సంబంధించిన అభ్యంతరాలు, వివరాలను పరిశీలించి, సంబంధిత దరఖాస్తుదారుల నుంచి అవసరమైన సమాచారం స్వీకరించారు. హియరింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ ఇమ్రాన్ తెలిపారు. కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ చంద్రం తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ- పంట క్రింద పంట నమోదు చేయించుకోవాలి...



**గుడ్లవల్లేరు:ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలోని శేరీ కల్వపూడి, కూచికాయలపూడిలోని రైతు సేవా కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులకు ఏఓ ఎల్.సునీల్ నిర్వహించారు. వరి నాట్లు పూర్తి చేసిన రైతులు అందరూ కూడా వారి పంటను ఈ-- పంట క్రింద పంట నమోదు చేయించుకోవాల్సిందిగా ఆయన తెలియజేశారు. ఈ-- పంట నమోదు సెప్టెంబర్ 15వ తేదీ వరకు రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి నమోదు చేయించుకోవచ్చునని చెప్పారు. అలాగే పంట బీమా చేయించుకోని రైతులు ఆగస్టు 31వ తేదీ వరకు ఎకరానికి రూ.830 చెల్లించి బీమా రసీదు పొందవలసిందిగా తెలియజేశారు. రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ

**కార్పొరేట్ వైద్యానికి పేదలకు ప్రభుత్వం అండ గా ఉంటుంది: యార్లగడ్డ**
**ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే యార్లగడ్డ**






**గన్నవరం, ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి)** పేదల వైద్యానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.13,87,454 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపులపాడు మండలానికి చెందిన 8 మందికి రూ.3,75,849, గన్నవరం మండలానికి చెందిన 9 మందికి రూ.4,24,721, ఉంగుటూరు మండలానికి చెందిన 4 మందికి రూ.2,86,776, విజయవాడ రూరల్ మండలానికి చెందిన 7 మందికి రూ.3,00,108 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నిరుపేదలు అత్యవసర పరిస్థితుల్లో కార్పొరేట్ వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు వినిపించిన సమస్యలను ఓపికగా ఆలకించిన ఆయన, సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అర్జీల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా బాధితులకు సత్వర న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సాగు నిరాశాజనకం...





**గుడ్లవల్లేరు: ఆగష్టు 25 : :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ ఖరీఫ్‌లో రైతుకు సాగు నిరాశాజనకంగా మారింది. కూటమి ప్రభుత్వం వరి సాగు చేసుకోమని ప్రచార్భాటం చేసింది. తీరా కోటి ఆశలతో రైతులు సాగుకు ముందుకు వెళ్లి అవసరమైన ఖర్చులన్నీ చేసి చేతి చమురు వదిలించుకున్నారు. ఎల్‌నినో వచ్చిందంటూ...సాగునీటి ఎద్దడి వలన ఆరుతడి పంటలు వేసుకోవలసిందిగా శాస్త్రవేత్తలతో సమావేశాలను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ తరుణంలో సాగు చేసిన రైతులు దిక్కు తోచని స్థితిలోకి జారిపోయారు. కొన్ని చోట్ల రైతులు పంట వేయకుండా తమ సాగు భూములను వదిలేశారు. ఇలా గుడ్లవల్లేరు మండలంలో దాదాపు వెయ్యి ఎకరాల్లో సాగు చేయకుండా రైతులు వదిలేశారంటే ఏ మాత్రం అతిశయోక్తి లేదు, ఆ భూముల్లో మేకలు, గొర్రెలు, గేదెలు మేత మేస్తున్న దశ్యాలు రైతన్న కడుపు తరుక్కుపోతున్నాయి. ఒకవేళ సాగు చేసే రైతులు ఉన్నా...సాగు నీరందక అస్తమానం ఇంజిన్ల ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. ఆ పంట కాల్వల్లో కూడా గుర్రపుడెక్క, తూడు, నోచు పెరిగిపోయి మేటేసుకుకోవటంతో ఇంజిన్లకు సైతం నీరెక్కకుండా గాలి వస్తోంది. సాగునీరు సవ్యంగా అందక ఆదిలోనే హంసపాదులా కలుపు సమస్యలతో రైతన్నకు ఖర్చు రెట్టింపు అవుతోంది. పంట కాల్వలకు సవ్యంగా సాగునీరందక పోవటంతో సాగునేల పైరు ఎదగన్వికుండా నెరలిస్తోంది



# విలీన గ్రామాలతో సంబంధం లేకుండా.. 48 వార్డులతో మున్సిపల్ ఎన్నికలు : ఎమ్మెల్యే రాము

● గుడివాడ టిడిపి వార్డు కమిటీలతో ఎమ్మెల్యే రాము సమావేశం.. బూత్‌ల వారీగా డోర్ టు డోర్ సర్వే నివేదికలపై సమీక్ష..





**గుడివాడ,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణంలో చేపట్టిన టీడీపీ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పార్టీ కమిటీలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లకు సూచించారు. స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో పట్టణ టీడీపీ వార్డు కమిటీలు, క్లస్టర్,యూనిట్ ఇన్‌చార్జ్‌లతో ఎమ్మెల్యే రాము సమావేశమయ్యారు. ముందుగా బూత్‌ల వారీగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ కార్యక్రమం, సర్వే నివేదికలపై ఎమ్మెల్యే రాము సమీక్ష నిర్వహించారు. ఏ ప్రాంతంలో కార్యక్రమం పూర్తయింది.. ఎక్కడ ఇంకా వేగం పెంచాల్సి ఉంది.. ప్రజల నుంచి ఎలాంటి సమస్యలు వస్తున్నాయనే అంశాలపై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుడివాడలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. మనం చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు తెలియాలనీ, గుడివాడలో వచ్చిన మార్పును ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలన్నారు. కేవలం ప్రభుత్వం చేసిన పనులను చెప్పడం మాత్రమే కాకుండా.. ప్రజల సమస్యలను వినాలనీ, వాటిని నా దృష్టికి తీసుకురావాలనీ సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు ఐక్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు.

**డోర్ టు డోర్ బాధ్యతతో పూర్తి చేయాలి : SWC చైర్మన్ రావి..**

ఏపీ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో డోర్ టు డోర్ కార్యక్రమం వేగంగా సాగుతున్నప్పటికీ గుడివాడ పట్టణంలోని కొన్ని వార్డుల్లో కార్యక్రమం కొంత మందకొడిగా సాగుతోందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలవడం వల్ల వారి సమస్యలు మనకు తెలుస్తాయని, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించవచ్చని తెలిపారు.. ప్రజలకు మనం మరింత దగ్గరవుతామన్నారు. డోర్ టు డోర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మనకు ఎంతో ప్రయోజనం ఉంటుందనీ, కాబట్టి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.

**టీడీపీ కార్యక్రమాలకు జనసేన పూర్తి సహకారం : జనసేన ఇన్‌చార్జి శ్రీకాంత్..**జనసేన గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ.. కూటమి పార్టీల మధ్య సమన్వయం తోనే స్థానికంగా మరింత బలమైన ఫలితాలు సాధించగలమన్నారు. టీడీపీ నిర్వహించే కార్యక్రమాలకు కూటమి పక్షాన జనసేన పూర్తి సహకారం అందిస్తుందనీ, వార్డుల్లో, గ్రామాల్లో చేపట్టే కార్యక్రమాల్లో కలిసి పనిచేస్తున్నామన్నారు. సీనియర్ టీడీపీ నాయకులు పిన్నమనేని బాబ్జి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు వంగ్రాజు సాంబయ్య తదితరులు సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. సమావేశంలో గుడివాడ టిడిపి పట్టణ కార్యదర్శి బొంబాయి శ్రీను, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, క్లస్టర్ ఇన్చార్జులు పంచుమర్తి శ్రీనివాసరావు సయ్యద్ జబిన్, మాదాల సురేష్, గుడివాడ పట్టణంలోని వార్డు కమిటీలు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడాదినోత్సవ సంధర్భముగా ఆటల పోటీలు...



**ఏలూరు జిల్లా, నూజివీడు,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడు మండలం లో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అన్నవరంలో ఆగష్టు 29 క్రీడాదినోత్సవము సంధర్భముగా ఈ రోజు ఆటలపోటీలు నిర్వహించడం జరిగినది. అని పాఠశాల ప్రధానోపాధ్యాయుని విజయకుమారి తెలిపారు. ప్రధానోపాధ్యాయని మాట్లాడుతూ క్రీడలు మానసిక,ఉల్లాసానికి దోహదం చేస్తాయని తెలిపారు. గెలుపు,ఓటమి లు సహజమని తెలిపారు. ప్రతి విద్యార్థి రెండు క్రీడలు పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినోత్సవము సంధర్ధముగా ప్రతిసంవత్సరము ఆగష్టు 29 క్రీడా దినోత్సవము జరుపుకుంటామని తెలిపారు. టెన్నికాయిట్ ఆటలపోటీలను సీనియర్ ఉపాధ్యాయులు నాగరాజు ప్రారంభించారు. ఈ రోజు టెన్నికాయిట్, జావలిన్ త్రో పోటీలు నిర్వహిచడం జరిగినది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు నాగేంద్రరావు, నాగరాజు, ఫిలోమిన,దుర్గామల్లేశ్వరరావు, జయకుమారి,యం వి.రమణ, రాజేంద్రప్రసాద్,భోగిప్రసాద్, కృష్ణ కుమారి వ్యాయామ ఉపాధ్యాయుడు రవీంద్ర పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలకు ఎంపి బాలశౌరిని ఆహ్వానించిన గుడివాడ జనసేన నేతలు..



**గుడివాడ,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గుడివాడ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జనసేన శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయంలో ఎంపీ బాలశౌరిని మర్యాదపూర్వకంగా కలిసిన బూరగడ్డ శ్రీకాంత్.. గుడివాడ నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర దేవస్థానం చైర్మన్, జనసేన నాయకులు సాయన రాజేష్ ఎంపీ బాలశౌరిని కలిసి త్వరలో గుడివాడలో జరగనున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి మహోత్సవాలకు ఆహ్వాన పత్రిక అందజేశారు. వినాయక చవితి సందర్భంగా జరిగే ఉత్సవాలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి మహేష్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంగోలులో దారుణ హత్యకు గురైన నాయి బ్రాహ్మణుడు కుటుంబానికి ప్రభుత్వం అండ..

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవతో.. మహేంద్ర భార్య లక్ష్మి పేరుతో రెండు సెంట్ల నివాస స్థలం కేటాయింపు..

**గుడివాడ,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** ఒంగోలులో దారుణ హత్యకు గురైన గుడివాడకు చెందిన నాయి బ్రాహ్మణ సంఘీయుడు గరిటెపల్లి మహేంద్ర కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. మహేంద్ర కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం రెండు సెంట్ల నివాస స్థలాన్ని కేటాయించింది. గుడివాడ రూరల్ మండలం సిద్ధాంతం గ్రామంలో నివసిస్తున్న మహేంద్ర కుటుంబాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇటీవల పరామర్శించారు. ఆ సమయంలో కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే.. వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మహేంద్ర కుటుంబ పరిస్థితిని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి ఎమ్మెల్యే రాము తీసుకెళ్లారు. కుటుంబానికి సొంత నివాసం కల్పించాలన్న విజ్ఞప్తికి సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. చంద్రబాబు ఆదేశాలతో సిద్ధాంతం గ్రామంలోని జనావాసాల మధ్యలో మహేంద్ర భార్య లక్ష్మి పేరుతో ప్రభుత్వం రెండు సెంట్ల నివాస స్థలాన్ని కేటాయించింది. గుడివాడ లోని ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఎస్డబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు కలిసి మహేంద్ర కుమార్తె కుమారుడు మాధవి, భరత్ లకు పొజిషన్ సర్టిఫికెట్ అందజేశారు. మహేంద్ర కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి



నివాస స్థలం కేటాయించడంపై కుటుంబ సభ్యులు, నాయి బ్రాహ్మణ సంఘ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము లకు మహేంద్ర కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘ రాష్ట్ర నాయకులు దేవరపల్లి కోటి, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు వికృత్తి పోతురాజు, పాణేశ్వరరావు, శ్రీకాంత్, టిడిపి నాయకులు రెడ్డి షణ్ముఖ, పలువురు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కర్తవ్యంతో పని చేయాలి: అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి



**రౌతులపూడి,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** అంగన్వాడీ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణ వివిధ ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ప్రారంభ బాల్య దశలో లింగ సమానత్వంపై చర్చించారు. అంగన్వాడీల్లో డిజిటల్ కంటెంట్ వినియోగంపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. డిజిటల్ కంటెంట్,ఎడ్యుకేషన్ సిస్టమ్, వివిధ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ప్రయోజనాలు, ప్రభుత్వ, ఇతర డిజిటల్ వేదికల ద్వారా సమాచారాన్ని అందించడం,ఎస్ ఎంఎస్, వాట్సాప్, వంటి డిజిటల్ మాధ్యమాల వినియోగంపై వివరించారు. అనంతరం పిల్లల అభివృద్ధి స్థాయిని అంచనా వేసే విధానం,అంచనా సమయంలో పాటించాల్సినవి, పాటించకూడనివి, పిల్లల అభివృద్ధి నైపుణ్యాలను తల్లిదండ్రులు, ఇతరులతో సమర్థవంతంగా ఎలా పంచుకోవాలనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. పిల్లల అభివృద్ధిలో ఉన్న లోటుపాట్లను గుర్తించి, వాటిని అధిగమించేందుకు అవసరమైన చర్యలు,వంటి అంశాలపై అవగాహన కల్పించారు. చివరగా శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం, ముందుకు తీసుకెళ్లాల్సిన కార్యాచరణపై చర్చించి 6వ రోజు శిక్షణను ముగించారు. అరురోజుల శిక్షణ కార్యక్రమం నేటితో ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామ అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాపులపాడు మండలంలో ముగిసిన జ్ఞానజ్యోతి కార్యక్రమం




**హనుమాన్‌జంక్షన్,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** బాపులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 120 రోజుల జ్ఞానజ్యోతి కార్యక్రమం మంగళవారం విజయవంతంగా ముగిసింది. సీడీపీఓ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ అధికారి జి.మంగమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆగస్టు 11 నుంచి 13 వరకు, తిరిగి ఆగస్టు 22 నుంచి 25 వరకు వివిధ దశల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం, పోషకాహారం, పిల్లల సమగ్ర అభివృద్ధి, పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పాల్గొన్న వారికి సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌పీలు డి.దుర్గారావు, కె.సుజ్ఞానం, కె.రజిత, బాపులపాడు మండల సూపర్‌వైజర్లు కె.శాంతిశిరీష, సుమిత్ర, ఎం.ఝాన్సీతో పాటు మండల అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధి మార్పిడి కేంద్రం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు



**గుడివాడ,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్ మెంట్ సెల్ వారి ఆధ్వర్యంలో నేటి పోటీ ప్రపంచంలో యువతకు విద్యతో పాటు సరైన ఉపాధి అవకాశాలు, ఉద్యోగ సమాచారం మరియు నైపుణ్యాభివృద్ధి అనే అంశం మీద ఉపాధి మార్పిడి కేంద్రం వారిచే అవగాహ సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తెలియజేసారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉపాధి మార్పిడి కేంద్రం, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వై.ఎస్. బ్రహ్మం మాట్లాడుతూ ఉద్యోగం కోరుకునే అభ్యర్థులు, ఉద్యోగ అవకాశాలను అందించే సంస్థల మధ్య అనుసంధానం కల్పించే వేదికగా ఉపాధి మార్పిడి కేంద్రం పనిచేస్తుందని నిరుద్యోగ యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలు మరియు అనుభవానికి అనుగుణంగా అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాల గురించి సమాచారాన్ని పొందవచ్చని తెలియజేసారు. ఉపాధి మార్పిడి కేంద్రం యంగ్ ప్రొఫెషనల్ ఎస్.జయరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగ నమోదు ప్రక్రియ, ఉద్యోగ అవకాశాల అన్వేషణ, నైపుణ్యాభివృద్ధి, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల్లో అవకాశాలు, ఇంటర్వ్యూ నైపుణ్యాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. యువత ఉపాధి మార్పిడి కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకుని తమ విద్యార్హతలకు తగిన ఉద్యోగాలను పొందడంతో పాటు, అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్లేస్ మెంట్ ఆఫీసర్ వి. నాగేంద్ర కుమార్, మరియు కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్ మెంట్ సెల్ కమిటీ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

# హామీని నెరవేర్చిన ఎంపి బాలశౌరి కి కృతజ్ఞతలు తెలిపిన పెడన హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ



**పెడన,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** ఎన్నికల్లి హామీని నెరవేర్చిన ఎంపీ బాలశౌరి కి పట్టణ ప్రముఖులు హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ నాయకులు బుధవారం నాడు బందరు లో కలసి కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి కమిటీ నాయకులు బొడ్డు వేణుగోపాలరావు నాయకత్వంలో బొడ్డు దిక్షానందుడు బల్ల ప్రసాద్ చందన నారాయణరావు ఎక్కల శ్యామలయ్య ఎర్ర రాజా ఎక్కల బసవ కమ్మగంటి బాబు తదితరులు ఎంపీ ని కలిశారు. పెడన పట్టణంలో హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో బందరు ఎంపీ బాల సౌరీ దృష్టికి ఇటీవల హిందూ స్మశాన అభివృద్ధి కమిటీ సభ్యులు కూటమి నాయకులు ప్రజలు తీసుకుని వెళ్లారు. ఆ సందర్భంగా ఎంపీ బాలసౌరి హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. హామీ ప్రకారం ఎంపీ హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి హడ్కో నుంచి సి ఎస్ ఆర్ నిధులు కోటి 80 లక్షలు మంజూరు చేయించారు. ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేయించిన ఎంపీ బాలశౌరి ని పెడన పట్టణ ప్రముఖులు రాష్ట్ర బీసీ నాయకులు బొడ్డు వేణుగోపాలరావు సారధ్యంలో హిందూ స్మశాన అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి మండల్ సేవలు చిరస్మరణీయం: జాడి శ్వేత

**గిద్దలూరు,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** వెనుకబడిన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం కోసం విశేష కృషి చేసిన బిందేశ్వరి ప్రసాద్ మండల్ (బి.పి. మండల్) జయంతి వేడుకలను మంగళవారం గిద్దలూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.పి. మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీసీ నాయకులు, సంఘాల ప్రతినిధులు ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి జాడి శ్వేత మాట్లాడుతూ, దేశంలోని సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల పరిస్థితులను అధ్యయనం చేసి వారికి సముచిత అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మండల్ కమిషన్ చేసిన సిఫార్సులు భారతదేశంలో సామాజిక న్యాయ సాధనకు కీలక మలుపుగా నిలిచాయని పేర్కొన్నారు. “వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగాలు, పాలనలో సమాన అవకాశాలు లభించాలనే లక్ష్యంతో బి.పి. మండల్ చేసిన కృషి చిరస్మరణీయం. బీసీల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం” అని అన్నారు. మండల్ ఆశయాలను కొనసాగిస్తూ బీసీల విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం మరియు సామాజిక



అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని 139 కులాల రాష్ట్ర జనరల్ సెక్రటర్ ఓ.వెంకటయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బి.సి.సంక్షేమ సంఘము అధ్యక్షుడు అద్దంకి. మధుసూధనరావు,వాల్మీకి సంఘము నాయకులు నల్లబోతుల వెంకటేశ్వర్లు, శాలివాహన సంఘము నాయకులు సుండి. వెంకటరమణ,రజక సంఘ అధ్యక్షుడు పాలకవీటి బాలచెన్నయ్య ,రజక సంఘ వైస్ ప్రెసిడెంట్.అలసందల.పాండు, ఇతర బి.సి.నాయకులు పాల్గొని బి.పి. మండల్‌కు నివాళులర్పించారు.

# అమలాపురంలో డీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన డిఐజి అశోక్ కుమార్



**అమలాపురం,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన డీఎస్పీ కార్యాలయాన్ని మంగళవారం ఏలూరు రేంజ్ డీఐజీ జి.వి.జి. అశోక్ కుమార్, ప్రారంభించారు. ముందుగా డీఐజీకి వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిరాజు, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ, బొమ్మి ఇజ్రాయెల్, పేరాబత్తుల రాజశేఖరం,అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అల్లాడ శరత్‌బాబు, పెచ్చెట్టి చంద్రమౌళి,ఆర్డీఎస్ ప్రసాద్, కంచిపల్లి అబ్బులు,బోణం సత్యవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, అదనపు ఎస్పీ మహేంద్ర మత్తే, అమలాపురం ఎస్‌డీపీఓ టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, అమలాపురం టౌన్ పోలీసు ఇన్‌స్పెక్టర్ పి. వీరబాబు,ఎస్సైలు, పంచాయతీరాజ్ అధికారులు, ఇతర పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు. నూతన డీఎస్పీ కార్యాలయం అందుబాటులోకి రావడంతో అమలాపురం సబ్ డివిజన్ పరిధిలో పోలీసు పరిపాలన, శాంతిభద్రతల పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఏర్పడిందని అధికారులు తెలిపారు.

# బీసీల పితామహుడు బిపి మండల్

---బీపీ మండల్ జయంతోత్సవ సందర్భంగా ఘన నివాళులర్పించిన పి.ఎల్.పి యాదవ్

**మార్కాపురం,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** భారతదేశ ప్రజలకు బిసి రిజర్వేషన్ ఫలాలను వీపీ సింగ్ ప్రభుత్వం ద్వారా అందింపజేసినటువంటి బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిపి మండల్ యాదవ్ 108వ జయంతి కార్యక్రమాన్ని మార్కాపురం బీసీ భవన్ లో నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ నిర్వహిస్తూ ఆగస్టు 25 1918 సంవత్సరంలో జన్మించినటువంటి బీపీ మండల్ 1982వ సంవత్సరం ఏప్రిల్ 13వ తేదీ నాడు పరమపదించారని అన్నారు ఉత్తర బీహార్ లోని మదేపురాకు చెందినటువంటి ఒక ధనిక యాదవ భూస్వామి కుటుంబం నుంచి వచ్చినటువంటి బీపీ మండల్ 1968 లో బీహార్ ఏడవ ముఖ్యమంత్రిగా పని చేశారని ఉత్తమ పార్లమెంటేరియన్ గా ఆయన మండల కమిషన్కు ప్రసిద్ధి చెందిన రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్కు చైర్మన్ గా పని చేశారని అన్నారు ఓబీసీలుగా పిలవబడే భారత జనాభాలోని ఒక విభాగాన్ని సమీకరించింది మరియు భారత రాజకీయ లలో తక్కువ ప్రాతినిధ్యం ఉన్న మరియు అనగారిన వర్గాలకు సంబంధించిన విధానాలపై తీవ్రమైనటువంటి చర్చను వీరిచ్చినటువంటి కమిషన్ రిపోర్టు మొదలుపెట్టింది. మొట్టమొదటిగా 1941 లో 23 ఏళ్ల వయసులో బీపీ మండల్ బీహార్ లోని భాగల్పూర్ జిల్లా పరిషత్తులో సభ్యుడు అవడంతో ఆయన రాజకీయ భవిష్యత్తు ప్రారంభమై 1952లో బీహార్ రాష్ట్ర శాసనసభకు జరిగినటువంటి మొదటి సార్వత్రిక ఎన్నికలలో ఆయన కాంగ్రెస్ పార్టీ టికెట్ పై పోటీ చేసి సోషలిస్టు పార్టీకి చెందినటువంటి భూపేంద్ర నారాయణ మండల్ పై మదేపుర అసెంబ్లీ



నియోజకవర్గం నుంచి ఎన్నికవ్వడం జరిగింది. సోషలిస్టు భావాలను రూపొందించడంలో మరియు మదేపురాను సోషలిజం ప్రచారానికి ఒక ప్రదేశంగా స్థాపించడంలో నారాయణ మండల్ ప్రభావంతమైన వ్యక్తి అయినప్పటికీ కూడా బీపీ మండల ఆయన ఎంతో గౌరవించేవారు బీహార్లోని పామా గ్రామంలో స్థానిక రాజపుత్ర భూత్వాలు ఒక కురుమి గ్రామం పై దాడి చేసినప్పుడు ఇది వెనుకబడిన తరగతుల పౌరులపై పోలీసుల అఘాయిత్యాలకు దారితీసింది బీహార్ అసెంబ్లీ సమావేశాల సమయంలో పోలీసులపై తక్షణ ప్రభుత్వ చర్య మరియు బాధితులకు పరిహారం అందించాలని అభ్యర్థించినందుకు మండల దేశవ్యాప్తంగా వార్తాపత్రికలలో ప్రధాన శీర్షికగా నిలిచారు తన అభ్యర్థన ఉపసంహరించుకోవాలనే ఒత్తిడి కారణంగా అతను ప్రతిపక్ష స్థానానికి వెళ్లి ఆ పోరాటం కోసం పోరాడవలసి వచ్చిందని ఇది అధికార పార్టీని అవమానించిందని అతని చర్యలకు రామ్ మనోహర్ లోహియా అతన్ని తన యొక్క సంయుక్త సోషలిస్టు పార్టీకి అధ్యక్షుడిగా నియమించారని పి ఎల్ పి యాదవ్ తెలియజేశారు. అనంతరం బీపీ మండల్ సంయుక్త సోషలిస్ట్ పార్టీ టికెట్ పై బీహార్ లోక్సభ ఎన్నికల్లో పోటీ చేసి రాష్ట్ర ప్రభుత్వంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖకు అధిపతిగా నియమించబడ్డారని తెలిపారు 1967లో శివశక్తి దళ్ అనే కొత్త పార్టీని స్థాపించాడు 1968 ఫిబ్రవరి నెల ఒకటో తేదీన బీహార్ ఏడవ ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసినటువంటి బిపి మండల్ అటుపిమ్మట దేశవ్యాప్తంగా ఉన్నటువంటి బీసీల సమస్య మీద కమిషన్ ఏర్పాటు చేసినటువంటి కేంద్ర ప్రభుత్వానికి ప్రతినిధిగా కమిషన్ చైర్మన్ గా పనిచేసి మండల కమిషన్ నివేదికలను వీపీ సింగ్ ప్రభుత్వానికి నివేదించడంతో అనంతరం జరిగిన పరిణామాల్లో 1990 దర్శకంలో బీసీ రిజర్వేషన్ అమలులోకి వచ్చాయని బీపీ మండల్ యాదవ్ యొక్క విశేషమైనటువంటి కృషి వల్ల దేశంలో ఉన్నటువంటి బీసీ లందరూ రిజర్వేషన్లు పొందగలుగుతున్నారని వారిని బీసీలందరూ కూడా బీసీల పితామహుడుగా కొనియాడుతున్నారని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు ఇల్లూరి రంగస్వామి గౌడ్ న్యాయవాదులు పిన్నిక నాగార్జున ప్రసాద్ యాదవ్ బాలరాజు యాదవ్ బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు వంకేశ్వరం శ్రీనివాస్ మాజీ సర్పంచ్ గుండం చర్ల గంగుల ఎల్లయ్య యాదవ్ రాంబాబు ముదిరాజ్ బాలి స్వర్ ముదిరాజ్ నాగం రామకృష్ణ వెంకటేష్ నాగేంద్ర జె లక్ష్మయ్య ప్రసాద్ తదితరులు పాల్గొని బీపీ మండల్ చిత్రపటానికి నివాళులర్పించారు.

# ఎల్ నినో ని రైతులు పెడచెవిన పెట్టొద్దు - ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

● పంటల బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోండి-డిఏవో సిహెచ్.తిరుమల దేవి

● మైలవరంలో ఘనంగా జిల్లా స్థాయి కిసాన్ మేళా--2026 ● పది మంది ఉత్తమ రైతులకు ఘన సన్మానం





**మైలవరం,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** ఎల్ నినో ని రైతులు పెడచెవిన పెట్టొద్దనీ,నీటి ఎద్దడి తీవ్రత వస్తుందని,పంటలు సాగుచేసే విషయంలో రైతులు ఆచితూచి అడుగులు వేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ,ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో మైలవరం పట్టణంలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాలు లో మంగళవారం జిల్లాస్థాయి కిసాన్ మేళా–2026 నిర్వహించారు. జిల్లాస్థాయి కిసాన్ మేళా లో వ్యవసాయ, పశుసంవర్ధక, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ, ఉద్యాన స్టాల్స్,అలాగే రైతులు పంట బీమా రిజిస్ట్రేషన్ కొరకు స్టాల్ ఏర్పాటు చేశారు. రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి కార్యక్రమం అలాగే వ్యవసాయ మరియు అనుబంధ శాఖల విజ్ఞాన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు హాజరయ్యారు. జిల్లా వ్యవసాయ అధికారి సిహెచ్.తిరుమల దేవి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ ఎల్ నినో దృష్ట్యా రైతాంగాన్ని అప్రమత్తం చేయడం కోసమే ఈ కిసాన్ మేళా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ఆగస్టు మాసంలో 60 శాతం వర్షపాతం నమోదైనప్పటికీ వాతావరణం వేడిగా ఉంటుందని తెలియజేశారు. వి బి జి రామ్ జి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయగలిగితే రైతులకు కొంత ఊరట లభిస్తుందని,దీనిపై కేంద్రం పరిశీలించా లని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు,నూతన సాంకేతి క పరిజ్ఞానంపై రైతులకు అవగాహన ఉండాలని పేర్కొన్నారు.

**పంటల బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోండి-డిఏవో సిహెచ్.తిరుమల దేవి..** జిల్లా వ్యవసాయ అధికారి సిహెచ్.తిరుమల దేవి మాట్లాడుతూ పంటల బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే వివిధ పథకాలు, మట్టి నమూనా పరీక్ష కార్డులు, సబ్సిడీపై యంత్ర పరికరాలు పంపిణి, అన్నదాత సుఖీభవ గురించి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే ఉద్యాన శాఖ జిల్లా అధికారి పి.బాలాజీ ఉద్యాన శాఖ నందు ప్రస్తుతం అందుబాటులో ఉన్న పథకాల గురించి రైతులకు వివరించారు. పశుసంవర్ధక శాఖ జెడి చంద్రశేఖర్ సామూహిక పశుగ్రాసం పెంచుకోవాల ని రైతులకు సూచించారు. మండలానికి 50 యూనిట్స్ అందజేస్తారని తెలియజేశారు. రైతులకు గొర్రెల బీమా పథకం గురించి తెలియ జేశారు.



**బెట్ట సమయంలో రసం పీల్చే పురుగులు స్థాయి ఎక్కువగా ఉంటాయి:డా. యమ్.కిషోర్..** బెట్ట సమయంలో రసం పీల్చే పురుగులు స్థాయి ఎక్కువగా ఉంటాయని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ యమ్.రవి కిషోర్ అన్నారు. పత్తి,వరి, మిరప వర్షభావ పరిస్థితుల్లో ఎదుగుదల తక్కువ ఉంటుందని, పూత కాపాడుకోవాలని తెలిపారు. బెట్ట పరిస్థితు లలో వ్యాధి నిరోధక శక్తి అందించాలన్నారు. రసం పీల్చే పురుగుల నివారణకు వేప నూనె పిచికారి చేయాలని తెలిపారు. అలాగే పంటలు పంట యాజమాన్య పద్ధతులపై వివరించారు.

**పది మంది ఉత్తమ రైతులకు ఘన సన్మానం:** ఎన్టీఆర్ జిల్లాలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు మరియు రసాయన రహిత వ్యవసాయం పీఎండీఎస్ చేస్తున్న రైతులలో 10 మంది ఉత్తమ రైతులను సభా వేదికపై ఘనంగా సన్మానించారు. వీరిలో దూడిపల్ల కిషోర్ (కొమ్మిరెడ్డిపల్లి), భీమిరెడ్డి బాలిరెడ్డి(రెడ్డిగూడెం), కాకర్ల చిట్టిబాబు (చంద్రుపట్ల), కొల్లి కోటిరెడ్డి (నున్న), వీరమాచినేని కిషోర్ (జగ్గయ్యపేట), షేక్ రంజాన్ సాహెబ్ (పెనుగంచిప్రోలు), చనమోలు సత్యనారాయణ (వెల్వడం), పొన్నెకంటి నాగమల్లేశ్వరరావు (తెల్లదేవరప్పాడు), మాగంటి రమేష్(కంచికచర్ల) సిహెచ్. రామకృష్ణారెడ్డి(దాసులపాలెం) ఉత్తమ రైతులుగా ఎంపికయ్యారు. వీరిని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు శాలువ కప్పి సత్కరించి అభినందించారు. అనంతరం కొనసాగిన కిసాన్ మేళా కార్యక్రమంలో గన్నవరం వెటర్నరీ కాలేజ్ ప్రొఫెసర్ రైతుల అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. సూపర్ మేయర్ పశుగ్రాస రకము గన్నవరం వెటర్నరీ కాలేజ్ నందు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు సంబంధించి రైతుల ప్రశ్నోత్తర కార్యక్రమంలో రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు(గాంధీ), మైలవరం ఏఎంసీ చైర్మన్ పొనకళ్ళ నవ్య శ్రీ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలాజీ కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి యమ్.హనుమంతరావు, ఇరిగేషన్ ఈఈ అరుణ,లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రియాంక,రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ గుడిపూడి శ్రీనివాసరావు, మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. శ్రీనివాసరావు, కె వి కె గరికపాడు ఎస్ఎంఎస్ డాక్టర్ పి ఎన్ శివప్రసాద్, కె వి కె గరికపాడు ఎస్ఎంఎస్ డాక్టర్ ఎన్. రాజశేఖర్, కె వి కె గరికపాడు ఎస్ఎంఎస్ (ఉద్యాన) డాక్టర్ కె.లక్ష్మీ కళ, ఏపీఎమ్ ఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ పివిఎస్ రవికుమార్, ఆత్మ డిటిసి మౌనిష, మైలవరం మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణి, జి కొండూరు మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్ సూరిబాబు,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు రామారావు, గొల్లపూడి మరియు కొండపల్లి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు నర్రా వాసు, చెన్నబోయిన చిట్టిబాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,మైలవరం, చంద్రగూడెం సొసైటీ చైర్మన్ లు కె.వెంకట నారాయణ, మోర్ల వెంకట రోశాలు, రాష్ట్ర లైవ్ స్టాక్ అభివృద్ధి కర్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్,ఏ ఈ ఒ లు,వి ఏ ఏ లు, వి హెచ్ ఏ లు జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి రైతులు పాల్గొన్నారు.

## తారా నగర్ లో ఘనంగా శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ

● అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన బేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్, ఆగష్టు 25 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి తారా నగర్ కూరగాయల మార్కెట్ వద్ద కొలువైన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి బోనాల పండుగ మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. చెరుకు వ్యాపారం ప్రొప్రైటర్ తెలుగు సుభాష్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని, సకాలంలో వర్షాలు పడి పాడి పంటలు బాగుండాలని, వ్యాపార, విద్యా, ఉద్యోగ రంగాల్లో అందరికీ మంచి జరగాలని, ప్రజలందరూ ఐక్యమత్యంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ డి. వీరేశం గౌడ్, బీసీ నాయకులు కటికె రామచందర్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కె. నరసింహ యాదవ్, మహిపాల్ రెడ్డి, గోపాల్ ముదిరాజ్, పాండు ముదిరాజ్, రజక సంఘం శ్రీనివాస్, భీమిని శ్రీనివాస్, కటికె సంతు, ప్రజాప్రతినిధులు, సుభాష్ ముదిరాజ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శాంతి భద్రతులకు విఘాతం కలిగించొద్దు. బంటుమిల్లి ఎస్సై నాగరాజు



**కృత్తివెన్ను,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** మిలాద్ ఉన్ నబి పండుగను మత సామరస్యానికి ప్రతీకగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బంటుమిల్లి ఎస్ ఐ నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన తవులేకుండా పరస్పరం గౌరవించుకుంటూ సోదర భావంతో పండుగ జరుపుకోవాలని ఆయన అన్నారు శాంతి భద్రతల కోసం పోలీసు వారికి సహకరించాలని ఆయన అన్నారు

## అంగన్వాడీ కార్యకర్తలకు ఎమ్మెల్యే పలు సూచనలు



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు ప్రాజెక్టు ఐ సి డి ఎస్ సి డి పి ఓ సత్యవతి ఆదేశాల మేరకు పెనుగంచిప్రోలు జగ్గయ్యపేట వత్సవాయి మూడు మండలాల అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ ముగింపు రోజు మంగళవారం కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సమ్మిళిత విద్య మరియు పిల్లల్లో కలిగే ముఖ్యమైన ఫైవ్ డొమైన్స్, శారీరక అభివృద్ధి, సామాజిక భావోద్వేగా అభివృద్ధి మరియు నైపుణ్యాభివృద్ధి, మేధాభి వృద్ధి భాషాభివృద్ధి, సౌందర్యాత్మక అభివృద్ధి,సాంస్కృతిక అభివృద్ధి, గురించి రిసోర్స్ పర్సన్,పాము నాగేశ్వరరావు అంగన్వాడీ కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన అంగన్వాడీ కార్యకర్తలకు కొన్ని సలహాలు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ సత్యవతి , సూపర్వైజర్స్, రజనీ జ్వాల, వెంకట కుమారి, రిసోర్స్ పర్సన్స్ పాము నాగేశ్వరరావు , మర్రి ప్రభాకర్ , ఆరేపల్లి ప్రకాష్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు...

## దూబ రాంబాబు కు "డాక్టరేటు" ప్రధానం..



**రాజాం,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** మానవత్వం పరిమ లించే మంచి మనిషి,నిష్కలంక హృదయుడు, నిస్వార్ధపరుడు, నిజాయితీ కలిగిన మానవతా మూర్తి,మానవత్వానికి మరో రూపం, భ్రాతృత్వం కలిగిన దాన కర్ణుడు, ఆపదలో ఉన్నవారు అన్నా అని పిలిస్తే నేనున్నాను అనే భరోసా కల్పించే బాంధ వ్యుడు, నిబద్ధత కలిగిన నిస్వార్ధ పరుడు,నిరంతర శ్రామికుడు, నిత్య కృషివలుడు ఇన్ని మంచి సుగుణాలు కలిగిన వ్యక్తి మన దూబ రాంబాబు. ఈయన డాక్టర్ ఎన్.టి.ఆర్ వైద్యా సేవ సంక్షేమ పథకం లో విజయనగరం, పార్వ తీపురం జిల్లాల మేనేజర్ గా పేద ప్రజలకు సేవలు అందిస్తున్న వ్యక్తి దూబ రాంబాబు. ఈయన ఎక్కడ పని చేస్తే అక్కడ తన కంటూ ఒక గుర్తింపు సంపాదించి ఆ జిల్లా అధికారులు దగ్గర మన్ననలుతో పాటుప్రశంసలు పొంది జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా అవార్డులు పొందడం అయనకి అనవాయితీగా వస్తుంది. స్వశక్తిగా ఎదుగు తున్న దూబ రాంబాబు ఎన్నో అవార్డులు అయనను వెతుకు కుంటూ ఆయన చెంతకు చేరి వాటి విలువలను మరంతా పెంచి కున్నయి. 80 వ స్వతంత్ర దినోత్సవ సందర్బంగా ఈయన చేసిన సేవలను కొనియాడుతూ అమెరికాకు చెందిన "డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ కి చెందిన ఛాన్స్ లర్ డాక్టర్. అమోస్ చేతులు మీదుగా మంగళ వారం విశాఖపట్నం ఉన్న పబ్లిక్ లైబ్రరీ హాల్ లో డాక్టరేట్ అవార్డు ప్రదానంతో పాటు దుసాల్వ్ తో సన్మానం చేసి ఆయన సేవలను కొనియాడారు. రాంబాబు కి డాక్టరేట్ రావడం చాలా సంతోషంగా ఉందని అయన కుటుంబ సబ్యులు, స్నేహితులు, అభిమానులు, శ్రీ విజయ మల్టీ హాస్పిటల్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పాఠశాల కార్మికుల వేతనాలు,బిల్లులు వెంటనే చెల్లించాలి!

ఏఐ సిసిటియు జిల్లా కార్యదర్శి వేముల బక్కయ్య డిమాండ్!



**నూజివీడు,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** నూజివీడు నియోజకవర్గం ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు మూడు నెలల వేతనాలు, బిల్లులు పారిశుధ్య కార్మికులు ఆయాలకు ఆరు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని నెక్కలం గొల్లగూడెం గ్రామంలో అఖిలభారత స్కీమ్ వర్కర్స్ ఫెడరేషన్ (AISWF) మండల అధ్యక్షురాలు కలపాల రాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి బక్కయ్య డిమాండ్ చేశారు. పాఠశాల విద్యార్థులకు జూలై నెలలోనే తల్లికి వందనం డబ్బులు వేసిన నేటికీ కార్మికులకు జీతాలు బిల్లులు చెల్లించకపోవడం దారుణమన్నారు. భోజన కార్మికులకు మూడు నెలలు బిల్లులు,వేతనాలు ఆయాలకు ఆరు నెలలుగా వేతనాలు చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు కూటమి ప్రభుత్వం గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు ఆకలితో అలమటిస్తూ అప్పులు పాలాయి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏమాత్రం లేదని చేయబట్టారు .వెంటనే వేతనాలు బకాయిలు చెల్లించాలని నిరసన తెలియజేస్తూ ఆగిరిపల్లి ఎంఈఓ కార్యాలయం వద్ద 27 ఆగస్టు 2026వ తేదీన ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసిటియు కమిటీ సభ్యురాలు పల్లెపాము భవాని కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రభుత్వ, దాతల సేవలను వినియోగించుకుని ఉన్నతంగా ఎదగాలి

-జడ్పీ హైస్కూల్లో నూతన డైనింగ్ హాల్ ను ప్రారం భించిన ఎమ్మెల్యే





**పెనుగంచిప్రోలు,ఆగష్టు 25 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల కేంద్రం లోని కె .వి .ఆ ర్. జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన ఎన్.ఆర్.ఐలు గూడే వనజ, గింజుపల్లి వాణి ల సహకారంతో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాన్ని మంగళవారం ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జలజ మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన ఎన్.ఆర్.ఐలు గూడే వనజ, గింజుపల్లి వాణి గార్ల సహకారంతో రూ.15 లక్షల వ్యయంతో ఈ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి చదువులు, పాఠశాలలో అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొని మీ అందరినీ కలుసుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు, విదేశాల్లో స్థిరపడినప్పటికీ తమ సొంత గ్రామం, తమ పాఠశాల, తమ ప్రాంతాన్ని మరచిపోకుండా విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం. ఈ పాఠశాల అభివృద్ధికి సహకరించిన ఎన్ఆర్ఐలు గూడే వనజ , గింజుపల్లి వాణి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా హేమ ముందుండి అందరినీ సమన్వయం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయం. గతంలో కూడా అనేక ప్రభుత్వ పాఠశాలలకు, విద్యార్థులకు సహాయం చేసిన వారి సేవాభావం ఎంతో గొప్పది. మనలో ఒక మంచి ఆలోచన రావాలి. మనం బాగా చదువుకోవాలి, మంచి మార్కులు సాధించాలి, ఉన్నత స్థాయికి ఎదగాలి. అదే సమయంలో మనం చదివిన పాఠశాలకు, మన గ్రామానికి, మన సమాజానికి తిరిగి మంచి చేయాలనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలి. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోంది. మంచి ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, ఇతర అవసరమైన సదుపాయాలను అందిస్తోంది. కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎవరూ తక్కువ అనే భావన కలిగి ఉండకూడదు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా, ఇంకా మెరుగ్గా మనం రాణించగలం అనే ఆత్మవిశ్వాసం ఉండాలి. జీవితంలో చదువు ఎంత ముఖ్యమో, క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యం. మంచి మార్కులు రావడం, మంచి ఉద్యోగం సంపాదించడం, డబ్బు సంపాదించడం ఎంత ముఖ్యమో. మన ప్రవర్తన, మన సంస్కారం, మన క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యమైనవి. అదేవిధంగా ప్రతి విద్యార్థిలో దేశభక్తి, సామాజిక బాధ్యత ఉండాలి. దేశభక్తి అంటే కేవలం జాతీయ పండుగల రోజున జెండా ఎగురవేయడం మాత్రమే కాదు. సమాజానికి ఉపయోగపడే పని చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా బాధ్యతగా వ్యవహరించడం, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పర్యావరణాన్ని కాపాడటం కూడా దేశభక్తిలో భాగమే. మన దేశాన్ని 2047 నాటికి ప్రపంచంలోనే గొప్ప దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ 2047 గురించి చెబుతున్నారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తున్నారు. ఈ లక్ష్యాలు నెరవేరాలంటే యువత, విద్యార్థుల భాగస్వామ్యం ఎంతో అవసరం. అందుకే ప్రతి విద్యార్థి ఒక మంచి సంకల్పం తీసుకోవాలి. నేను బాగా చదువుకుంటాను... మంచి పౌరుడిగా ఎదుగుతాను. నా కుటుంబానికి, నా పాఠశాలకు, నా గ్రామానికి, నా రాష్ట్రానికి, నా దేశానికి ఉపయోగపడతాను అనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉండాలి. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణపై కూడా మనం దృష్టి పెట్టాలి. ప్రతి ఒక్కరూ వీలైనంత వరకు మొక్కలు నాటాలి. ఒక్కొక్కరు ఒక మొక్క నాటినా కోట్లాది మంది కలిసి కోట్ల మొక్కలు నాటినట్లవుతుంది. మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలుగుతాం. పరిశుభ్రత కూడా మన సామాజిక బాధ్యతే. మన ఇల్లు మాత్రమే కాదు... మన పాఠశాల, మన వీధి, మన గ్రామం కూడా పరిశుభ్రంగా ఉండాలి. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, ఇతరులకు కూడా పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి. పరిశుభ్రత ఉంటేనే ఆరోగ్యం ఉంటుంది. అలాగే నీటి సంరక్షణ చాలా ముఖ్యమైన అంశం. గతంలో ప్రతి గ్రామంలో బావులు ఉండేవి. తక్కువ లోతులోనే నీరు లభించేది. కానీ ఇప్పుడు వందల అడుగుల లోతుకు బోర్లు వేయాల్సిన పరిస్థితి వచ్చింది. భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. వర్షపు నీటిని మనం సంరక్షించుకోవాలి. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయాలి. మీరు ఈరోజు తీసుకునే మంచి నిర్ణయాలే రేపటి మీ భవిష్యత్తును నిర్ణయిస్తాయి. కాబట్టి సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి పెట్టండి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించండి. క్రమశిక్షణతో ముందుకు సాగండి. మీ తల్లిదండ్రులకు, మీ పాఠశాలకు, మీ గ్రామానికి మంచి పేరు తీసుకురండి. మీ అందరూ ఉన్నతంగా ఎదగాలని, మీ కలలను సాకారం చేసుకోవాలని, భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే గొప్ప వ్యక్తులుగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కర్ల వెంకటనారాయణ, దేవస్థానం చైర్మన్ చుంచు రమేష్ బాబు , మాజీ ఎంపిపి వేగినేటి గోపాలకృష్ణ, దేవస్థానం మాజీ చై ర్మాన్లు వాసిరెడ్డి బెనర్జీ, కాకాని శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సు–ధీర్ బాబు, మాజీ జెడ్ పిటి సి గజ్జి కృష్ణమూర్తి, కట్టా వెంకట నరసింహారావు, నూతలపాటి కృష్ణ, మహమ్మద్ ఆజాద్, దుడ్ల కొండ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188